ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74003.

ఉదయం ★ ★ Regd: A-309

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-30
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరా శాస్త్రి

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	6-01
100 అం. 12 నెలలు	"	3-01
కంపెనీలు, పెండరు, కోర్టు వోటీలు	"	6-01
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-01

110330

సంపుటి: 2 సంచిక: 203 ★ సికిందరాబాద్, 9.5.1962 బుధవారం ★ 6 పేజీలు: 7 నయాపైసలు

విద్యుచ్ఛక్తి కొరత నివారణకు గ్యాస్ టర్బైన్ల కొనుగోలు

విదేశ మారక ద్రవ్యం మంజూరుకై కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

చర్చలకై మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, చీఫ్ ఇంజనీర్‌లు త్వరలో ఢిల్లీకి పయనం

హైదరాబాదు, మే 8

విద్యుచ్ఛక్తి కొరతను నివారించే నిమిత్తం 25 వేల కిలోవాట్ల శక్తిని ఉత్పత్తి చేయగల నాలుగు ఆయిల్ గ్యాస్ టర్బైన్లను కొనుగోలు చేయటానికి అవసరమైనవి దేశమారక ద్రవ్యాన్ని లభింపచేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని అభ్యర్థించినది.

ఈ టర్బైన్లు ఒక్కొక్కటి సుమారు కోటిరూపాయల ఖరీదు ఉంటుంది.

ఈ రకం టర్బైన్లు స్వల్పకాలంలో లభించటం కష్టమైన పక్షంలో 11 వేల కిలోవాట్ల వంతున ఉత్పాదన సామర్థ్యం కల రెండు ఆయిల్ గ్యాస్ టర్బైన్లు యిచ్చ ప్రస్తుతం ఇవి అమెరికాలో అందుబాటులో ఉన్నాయి. గనుక సత్వరమే రాష్ట్రానికి సమకూర్చవలసిందిగా కేంద్రాన్ని కోరటం జరిగింది. ఈ రకానికి చెందిన వాటికి ఒక్కొక్కటి సుమారు 42 లక్షల రూపాయల ఖరీదు ఉంటుంది.

ఈ విషయమై కేంద్రంతో చర్చించే నిమిత్తం రాష్ట్ర చీఫ్ ఇంజనీర్ ఢిల్లీకి వెడుతున్నారని, తర్వాత రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి కూడా ఢిల్లీకి వెడతారని ప్రభుత్వ అధికార ప్రతినిధి నేడు విలేఖరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

మామూలు థర్మల్ స్టేషన్ నిర్వాహణకన్నా టర్బైన్లకు రెట్టింపు ఖర్చు అవుతుంది. కాని వీటిలో పెక్కుసౌకర్యాలుకూడా ఉన్నాయి. ఆయిల్ గ్యాస్ టర్బైన్లను నెలకొల్పటం బహు సులభం. కేవలం స్విచ్‌లతోనే వీటిని పని చేయించట నిలిపివేయడం సాధ్యం గనుక, విద్యుచ్ఛక్తి, వాడకం అత్యధికంగా ఉండే సమయంలో సరఫరా హెచ్చించేందుకై వాటిని వినియోగించుకోవచ్చు. నేడు రాష్ట్రానికి అవసరమైనది సౌలభ్యమే.

ఈ రకపు టర్బైన్లను అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్. దేశాలలో వాడుతున్నారు. వాటిని డీసెల్ ఆయిల్ తో నడపవచ్చు.

చైనా, పాకిస్తాన్ కుతంత్రాల దృష్ట్యా ఉద్యమాలకు స్వస్తి

అకాలే నాయకుడు మాస్టర్ తారా సింగ్ ప్రకటన

లూధియానా, మే 8

భారత దేశం భద్రతకు చైనా పాకిస్తాన్‌ల వల్ల ఏర్పడ్డ ప్రమాదం తొలగి పోయే వరకు పంజాబీ సుబా సమస్యతో పాటు నిన్న సమస్యలను నిలిపి ఉంచాలని అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నేడు అభిప్రాయపడ్డారు.

ఈ సమయంలో పంజాబ్ ప్రజలు తమ రాజకీయ విభేదాలన్నిటిని విస్మరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ఈ క్లిష్ట పరిస్థితి దృష్ట్యా అంతరంగిక ఐక్యతను కాపాడు కోవలసిన అవసరం నేడు చాలా ఎక్కువగా ఉన్నదని ఆయన విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. ప్రతి భారతీయుడు అవసరానికి ఆదుకోవాలని, సిక్కులు, హిందువులు ఏకం కావాలని ఆయన అన్నారు.

కంగటపల్లిలో 176 ఇళ్ళు పరశురామ ప్రీతి

లక్షరూపాయల ఆస్థి దగ్ధం

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, మే 8

కడపజిల్లా కంగటివల్లి గ్రామంలో గతనెల 30 వ తేదీన సంభవించిన అగ్నిప్రమాదంలో 176 యిళ్ళు పరశురామ ప్రీతి అయినట్లు యిక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి నేడు అందిన సమాచారంద్వారా తెలుస్తున్నది.

ప్రమాదంలో మూడు జంతువులు చనిపోయాయి. లక్ష రూపాయలకు పైగా విలువకల ఆస్థి దగ్ధమైనట్లు అంచనా.

వ్యవసాయ కమిషన్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం యోచన

లోక్‌సభలో యస్ కె. పాటిల్ వెల్లడి

న్యూఢిల్లీ, మే 8

వ్యవసాయ కమీషన్‌ను నియమించే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్రమంత్రి వ్యవసాయ శాఖామంత్రి శ్రీ యస్. కె. పాటిల్ నేడు లోక్‌సభలో ఇండస్ మలిపోతాన్ అడిగిన ప్రశ్నకు సమాధానంలో తెలిపారు.

అన్ని రాష్ట్రప్రభుత్వాలనుండి సమాధానాలు వచ్చినతరువాత ఈ విషయంలో తుదినిర్ణయం గైకొనబడుతుంది.

అయితే రెండు రాష్ట్రప్రభుత్వాల నుండి మాత్రమే యింకా సమాధానాలు అందవలసియున్నది. (పి. టి. ఐ)

ఇండియా, భూటాను రోడ్డు ప్రారంభోత్సవం వాయిదా

న్యూఢిల్లీ, మే 8

ఈ నెలలో జరగవలసిన ఇండియా భూటాన్ రోడ్డు ప్రారంభోత్సవాన్ని వచ్చే సంవత్సరం మార్చి నెలకు లేదా ఎప్రిల్ కు వాయిదా వేయడానికి నిర్ణయించినట్లు విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ సంవత్సరం శుభ సంవత్సరం కాదన్నా కారణంగా ఈ ప్రారంభోత్సవాన్ని వాయిదా వేయాలని భూటాన్ మహారాజు స్వయంగా కోరినందున ఈ నిర్ణయం గైకొనబడింది.

తొలిశాస్త్రక్రమం ప్రకారం ఆరోడ్డుకు ప్రధానినెహ్రూ ఈ నెలలో ప్రారంభోత్సవం జరపవలసినది.

100 మైళ్ళకు పైగా పొడవుగల ఆ రోడ్డు భారతభూభాగంలోని వంటోస్టోరిస్ నుండి భూటాన్‌లోని పారో తోకలు పుతుంది

సుబాంద్రియోకు క్రుశ్చేవ్ విందు

మాస్కో, మే 8

మధ్యాహ్నం భోజనానికి ముందు ప్రధాని క్రుశ్చేవ్‌తో సమావేశానికిగాను ఇండోనేషియా విదేశాంగమంత్రి డాక్టర్ సుబాంద్రియోను నేడు క్రెమ్లిన్ కు ఆహ్వానించారు

కొన్ని పరికరాల కొనుగోలు విషయమై సంప్రదింపులు జరపడానికి ఆయన ఇక్కడికి వచ్చారు. యు ఎస్. ఐ

ఉథాంట్ కోపెన్ హేగన్ ప్రయాణం

స్టాక్ హోమ్ మే 8

ఐక్యరాజ్య సమితి జాతీయ కార్యదర్శి ఉథాంట్ స్వీడన్‌లో మూడురోజుల పర్యటన అనంతరం నేడిక్కడినుంచివిమానంలో కోపెన్ హాగన్ వెళ్ళారు. స్వీడన్‌లో ఉండగా ఆయన తమకు ముందు సమితి కార్యదర్శిగా ఉన్న డాగ్ హామర్ షెల్డ్ సమాధిని కూడా సందర్శించారు.

(యు. ఎన్. ఐ.)

శారు బ్రుక్తైన బొగ్గుగని కార్మికుల సమ్మె

శార్ బ్రెకెన్, మే 9

శార్ ప్రభుత్వ బొగ్గుగనులలో పని చేస్తున్న 45 వేల మంది గని కార్మికులు యితర ఉద్యోగుల ఈ రోజు ఉదయం నుంచి సమ్మె చేస్తున్నారు.

కూలి విషయంలో తలయెత్తిన మర్దనపై బొగ్గుగని కార్మికుల సంఘం సమ్మె పిలుపు నిచ్చింది

1923 సంవత్సరం తరువాత ఈ గనిలో నిరవధిక సమ్మె జరగటం ఇదే మొదటి పర్యాయం. సభ్యులంతా సమ్మెలో పాల్గొనటానికి అగీకరించినట్లు కార్మిక సంఘం తెలియ జేసింది.

ఎ యస్. పి.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యమండలి ఉపాధ్యక్షుడు గత సోమవారంనాడు చేసిన విందులో ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

విద్యుచ్ఛక్తి రేషనింగ్ చెల్లదని రిట్

హైకోర్టులో పరిశీలనకు స్వీకరణ

హైదరాబాదు, మే 8

గత ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి తెలంగాణా జిల్లాలో మాత్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెటిన విద్యుచ్ఛక్తి రేషనింగ్ చెల్లనేరదంటూ 47 మంది వినియోగదార్ల తరపున చంద్రయ్య అనే అతను దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను నెలవు కాలపు న్యాయమూర్తి శ్రీ చంద్రశేఖర్ శాస్త్రి నేడు పరిశీలనకు తీసుకున్నారు.

విద్యుచ్ఛక్తి వినియోగాన్ని పరిమితం చేస్తు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు రాజ్యాంగ విరుద్ధమని ఒక వినియోగాదారునకు మరో వినియోగదారుకు మధ్య విచక్షణ చూపుతున్నదని ఆచరణలో శిక్షగా పరిణమిస్తున్నదని దరఖాస్తుదారుని వాదం ప్రభుత్వ ఉత్తర్వు 1962 ఎప్రిల్ ఒకటవ తేదీ నుంచి అమలులోకి వచ్చినప్పటికి 1961 జనవరి 1వ తేదీ నుంచే 1961 డిసెంబర్ 31 వ తేదీ మధ్య విద్యుచ్ఛక్తి వినియోగించిన వారికి వర్తిస్తుంది. 1962 జనవరి ఒకటినుంచి విద్యుచ్ఛక్తి వాడకం ప్రారంభించిన వారికివర్తించదు అందువల్ల ఇది ఒక వినియోగదారుకు మరో వినియోగదారుకు మధ్య విచక్షణ చూపుతున్నది గనుక రాజ్యాంగం 14వ ఆర్టికల్ కు విరుద్ధం.

ఉత్తర్వువల్ల వ్యాపారవాణిజ్యాలు తలక్రిందులైనాయని కూడా దరఖాస్తుదారు తెలిపాడు విద్యుచ్ఛక్తిమీద ఆధారపడే వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూసేసుకోవలసి వచ్చి అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఒక మాటలో చెప్పాలంటే ప్రతిపౌరునికి తన ఇష్టం వచ్చిన వ్యాపారం కొనసాగించే హక్కునిస్తున్న రాజ్యాంగం 19వ ఆర్టికల్ కు ఇది విరుద్ధం రేషనింగ్ చేయబడిన విద్యుచ్ఛక్తి సగటు రేటు అధికంగా ఉన్నది. అందువల్ల వినియోగదారు తక్కువ విద్యుచ్ఛక్తి వినియోగించి ఎక్కువ డబ్బు చెల్లించవలసి ఉంటుంది.

వినియోగదారు ఎప్పుడు తన కోటాను అధిగమిస్తాడో తెలియదు కనుక ఆచరణలో ఇది శిక్షగ పరిణమిస్తుంది.

వాదోపవాదాలు విన్న తర్వాత న్యాయమూర్తి దరఖాస్తును పరిశీలకు స్వీకరించి రికార్డులు తెప్పించడానికి ఉత్తర్వు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వును కొట్టివేయాలన్న దరఖాస్తుపై అడ్వొకేట్ జనరల్ కు విద్యుచ్ఛక్తి బోర్డు న్యాయ సలహాదారుకు నోటీసులు జారీ చేశారు. స్టేటిటిషన్‌పై డివిజన్ బెంచి పరిశీలన జరుపుతుంది. దరఖాస్తుదారు తరపున శ్రీ కె. వెంకట రామయ్యకు జారైనది.

మాల్దా అల్లర్లపై రేపో మాపో పార్లమెంటులో ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ మే 8

మాల్దా పశ్చిమ బెంగాల్. సంఘటనలపై తూర్పు పాకిస్తాన్‌లో ఢాన్ రోపాహి మత కలహాల పైన ఒకటి రెండు రోజులలో సభకు వాస్తవిక విషయాలు తెల్పుతూ ప్రకటన చేయగలనని రాజ్యసభలో ప్రధాని నెహ్రూ నేడు చెప్పారు.

మాల్దాజిల్లాలో పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్ పర్యటన గురించి అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూన్న ప్రధాని ముషిదా బాద్ లో సుమారు వెయ్యిమంది హత్యచేయ బడ్డారని, సుమారు ఏడువందలబాలికలుఅపహరింపబడ్డారని, పాకిస్తాన్ పత్రికలలో అసాధారణమైన వార్తలు ప్రచురించ బడ్డాయని అన్నారు.

అయితే పాకిస్తాన్ పత్రిక పాకిస్తాన్ అబజర్వర్ విలేకరి ముషిరాబాద్ ప్రాంతంలో పర్యటించి అక్కడదమకు ఎటువంటి ఉద్రిక్తత కనిపించలేదని తన పత్రికలో వ్రాశాడని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించిన హడావిడితప్ప మరేంలేదు. ఎన్నికలలో పోటీ చెస్తున్న అభ్యర్థు లిద్దరూ ముస్లిములే. ఎవరూ హత్యకావడం అసహరింప బడటం కని జరగనేలేదు.

శ్రీ రాజేంద్ర ప్రసాద్‌కు ప్రేమపూర్వక వీడ్కోలు

పార్లమెంట్ భవనంలో ఉద్విగ్న సన్నివేశాలు

న్యూఢిల్లీ, మే 8

పదవీ విరమణ చేస్తున్న రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్‌కు పార్లమెంటు సభ్యులు నేటి సాయంకాలం పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాలులో సమావేశం ఏర్పాటు చేసి ప్రేమ పూర్వకంగా వీడ్కోలు యిచ్చారు

సభ్యుల తరపున లోకసభ స్పీకరు శ్రీహుకుంసింగ్ డాక్టర్ ప్రసాద్‌కు సమర్పించిన సన్మానపత్రంలో రాష్ట్రపతిని యీ ప్రాచీన భూమిలోని సాంప్రదాయాలలో ఉత్తమమైనవాటికి ప్రతినిధిగా వర్ణించారు.

అట్టహాసంలేని గాంభీర్యత "అత్యంత నిరాడంబరత్వం" దయామయదృష్టి, విశాల భావోన్నతి మొదలగు మీగుణసంపద ద్వారా రాష్ట్రపతి హోదాలో మీరు కొత్త అర్థాన్ని సృష్టించకలగారని, అందులో పేర్కొన్నారు.

జాతీయోద్యమంలోను, ఇతర రంగాలలోను డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నిర్వహించిన వీరోచిత పాత్రమగురించి ఆయనకు జోహారులర్పిస్తూ సన్మాన పత్రం చదువుతుండగా అధిక సంఖ్యలో హోదారైన ఉభయ సభల సభ్యులు పదే పదే హర్షధ్వానాలు చేశారు.

ఈ సన్నివేశం రాష్ట్రపతిని కదలించివేసింది. ఆయన అప్పటి కప్పుడు ప్రసంగిస్తూ స్వాతంత్ర్య పరిరక్షణకు. జాతి శ్రేయస్సు దృష్ట్యా శాస్త్ర మతం ప్రాంతీయ తత్వాలను విడనాడ టానికి కష్టించి కృషి చేయవలసిందిగా సభ్యులను ఉద్బోధించారు.

డాక్టర్ ప్రసాద్ తన ఉపన్యాసంలో దేశంలో ప్రజాస్వామిక వ్యవస్థ పనిచేస్తున్న తీరును ప్రస్తావించి ఈ ప్రయోగం విజయవంతంకావడానికి రాజకీయ పక్షాలపై తమ భారాన్ని తొలగించడానికి ఎన్నికలలో అభ్యర్థులు తమ ఖర్చులను తగ్గించుకోడానికి కృషి చేయాలని చెప్పారు

రాష్ట్రపతికి సమర్పించిన సన్మాన పత్రం సిల్కుపై ముద్రింపబడి దంతపు పేటికలో భద్రపరచారు. పార్లమెంటు సభ్యుల సంతకాలతో కూడిన సుదీర్ఘమైన పత్రంతోపాటు ఒక కంఠిని కూడా డాక్టర్ ప్రసాద్‌కు బహూకరించారు.

రాష్ట్రపతి సమావేశస్థలికివచ్చినపుడు జాతీయగీతం ఆలాపన చేయబడింది. లోకసభ స్పీకరు రాజ్యసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ ఆల్వా డాక్టర్ ప్రసాద్‌ను పుష్పమాలాలంకృతలను చేశారు.

సభ్యులు తవపట్లచూపిన అదరాభిమానాలకు రాష్ట్రపతి కృతజ్ఞత చెప్పి సభ్యులు సంతకాలు చేసిన పత్రం మిక్కిలి అమూల్యమైనదంటూ దానిని తాను భద్రపరచ ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

సెంట్రల్ హాలులో సమావేశం ముగిసిన తర్వాత పార్లమెంటు భవన ఆవరణలో రాష్ట్రపతికి అల్పాహారవిందు ఏర్పాటు చేశారు.

దేశానికి స్వాతంత్ర్య లభించిన తర్వాత ప్రభుత్వంతోను, అంతకు

(మిగతా 6 వ పేజీలో)

అమెరికా రాయబార కార్యాలయంముందు ప్రదర్శనలు

న్యూఢిల్లీ, మే 8

అణ్వాస్త్రపరీక్షలను పునః ప్రారంభించినందుకు సుమారు రెండువందల మంది కమ్యూనిస్టు కార్యకర్తలుఇక్కడి అమెరికన్ రాయబార కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

(పి. టి. ఐ.)

రాష్ట్రానికి నైవేలీ నుంచి విద్యుచ్ఛక్తి

సరఫరా కొరకు మద్రాసు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపాలని శ్రీనాగిరెడ్డి సూచన

హైదరాబాదు, మే 8

రాష్ట్రంలో ప్రస్తుతం ఏర్పడిన విద్యుచ్ఛక్తి కొరత నివారణకు సహాయకారిగా నైవేలీ థర్మల్ కేంద్రం నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా నిమిత్తం రాష్ట్రప్రభుత్వం వెంటనే మద్రాసుప్రభుత్వంతో సంప్రతింపులు ప్రారంభించాలని కమ్యూనిస్టు నాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి నేడు ఒక సూచన చేశారు.

శ్రీ నాగిరెడ్డి విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, ఒకటి, రెండు నెలలో ప్రారంభం కానున్న నైవేలి థర్మల్ కేంద్రం మూలంగా మద్రాసు రాష్ట్రం విద్యుచ్ఛక్తి ఉత్పత్తి రెండింతలు పెరుగుతుందని తెలిపిందనీ. అందువల్ల ఒకటి, రెండేళ్ళ పాటు మద్రాసు రాష్ట్రం నుంచి విద్యుచ్ఛక్తి సరఫరాకు ఏర్పాటు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి కష్టం కాబోదని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం చూపెట్టిన అశ్రద్ధ మూలంగా ప్రస్తుతం విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందని చెప్పి, యిందుకు నిదర్శనంగా యీ ఏడాది బడ్జెట్ లో భూగర్భ విషయాల సర్వేకు మూడు లక్షల రూపాయలు, కోళ్ళ పెంపకానికిగాను 37 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.

పి. టి. ఐ.

బెంగాల్ వెలిగించిన చైతన్య జ్యోతి

ఇతర ప్రాంతాలకు కాంతిని ప్రసరింప జేయాలని రవీంద్ర జయంత్యుత్సవాల ముగింపు సభలో పి.వి.జి. రాజు ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిది)

హైద్రాబాదు, మే 8

రవీంద్రుడు బెంగాల్‌లో వెలగించిన చైతన్య జ్యోతిని ఆరనివ్వకుండా కాపాడుతూ దీని కాంతిని భారత దేశంలో నలమూలలు వ్యాపింప చేయాల్సిన అవశ్యకతను గురించి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి శ్రీ పి వి. జి రాజు నేటి సాయంత్రం యిక్కడ ఉద్బోధించారు.

నారాయణగూడ నైయం. సి. ఏ. హాలులో నిర్వహించ బడిన రవీంద్రనాథ్ ఠాగూరు 101 వ వార్షికోత్సవ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పి వి జి. రాజు పై విషయాన్ని పేర్కొన్నారు సంవత్సరంనుండి నిర్వహింపబడుతున్న రవీంద్రుని వార్షికోత్సవాలతుది కార్యక్రమంగా ఈ ఉత్సవాన్ని హైదరాబాదులోని బెంగాల్ సమితి వారు నిర్వహించారు.

రవీంద్రుని జయంతి ప్రపంచం నలుమూలలో నిర్వహించ బడినదని సమితి అధ్యక్షుడు శ్రీ యస్. యన్ సేన్. స్వాగతోపన్యాసంలో తెలియజేశారు.

ప్రపంచంలో పరిస్థితులు తణకణంను మారుతున్న ఈతరుణంలో టాగూరు తత్వం ప్రపంచంలోఅనిదేశాలుఎక్కువగా ఆమోదిస్తున్నాయని శ్రీసేన్ అన్నారు టాగూరు రచనలు పపంచానికి సుపరిచితములేననివీటినిగురించిఎవరోఉపన్యాసం తయివ్వవలసిన పనిలేదని. టాగూరు, మరొక రచయితకాన, వేదాంతి. కాని ఏదో ఒక కాలంలో జన్మిస్తుంటారనీ అలాంటి వారంత అలాంటి వారు తమ మేధస్సును ఒకటా గూరు సాహిత్యంపై కాక అతని భూమిపై జన్మించిన ప్రతివారిపై జన్మించిన ప్రతి వారిపై ప్రసరింప చేయాలని కూడా మంత్రి శ్రీరాజు సూచించారు.

శ్రీ పి. వి జి. రాజు ప్రసంగం తరువాత మిటి కార్యదర్శి డాక్టర్ యస్. సి. ముఖర్జి కృతజ్ఞతలతో సభ ముగిసింది. తరువాత జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో కుమారి ఆమీనా రాయ్ చౌదరి, కుమారి అనురాధ రాయ్ చౌదరి నృత్యాలు కుమారి మనుహాముఖర్జి శ్రీమతి అంజనారాయ్ చౌదరి పాటలు టాగూరు రచించిన చండాలిక నేపథ్యనుండి కొన్ని ఘట్టాలు ప్రదర్శింపబడ్డాయి.

వాతావరణంపై అణ్వస్త్ర ప్రయోగాల ప్రభావం లేదట

వాషింగ్‌టన్, మే 8

వాతావరణంపై అణ్వస్త్ర ప్రయోగాల ప్రభావం ఉంటుందన్న అభిప్రాయాన్ని అమెరికా అణుశక్తి సంస్థ ఖండించినది.

అణ్వాయుధాల ప్రభావం అన్న 790 పేజీల పుస్తకంలో ఆ సంస్థ ఇలా అభిప్రాయ పడినది అస్థులైన అమెరికన్, తదితర వాతావరణ శాస్త్రజ్ఞుల అభిప్రాయం ప్రకారం అణ్వస్త్ర ప్రయోగాలవల్ల ప్రయోగాలు జరిగిన స్థలంలో స్థానిక ప్రభావం కొంత ఉండటం తప్ప వాతావరణంపై అణ్వస్త్ర ప్రయోగాల ప్రభావం ఉన్నట్టు తెలియదు.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క పరివారం)

భారతదేశంలో ఒక ప్రత్యేక శాసనం క్రింద నెలకొల్పబడినది:

సభ్యుల లయబిలిటీ పరిమితము

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

మేనేజిమెంటువారు, తమ

సెక్రటేరియట్ బ్రాంచి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

శ్రీ ఎమ్. పి పాయ్ గారిచే

హైదరాబాద్‌లో సెక్రటేరియట్ భవనాలలోపల

నేడే తెరువబడుచున్నదని

సంతోషపూర్వకంగా ప్రకటిస్తున్నారు

పంచాంగం

బుధవారం
9-5-1962

శ్రీ శుభకృత్తు సం॥ర వైశాఖ శుద్ధ షష్ఠి రాత్రి 3-37 వరకు, పునర్వసు సాయంత్రం 7-39 వరకు వర్జ్యం ఉదయం 7-2 మొదలు 8-48 వరకు పునర్వజ్యర రాత్రి 4-19 మొదలు.

వ్యాపారస్తులకు:-వెండి బంగారాలు తేజి. వ్రత్తిసూలు కొద్ది పెరుగుదల నూనెదినుసులు మంది చింతవండు తేజి ధాన్యాలు అవరాలు తేజీ.

రైతులకు:- భూములు దున్నుటకు, కోతలకు, ధాన్యాలు అమ్ముటకు మంచిది.

మంచిచెడ్డలు;-వృత్తి వ్యాపారాలకు దేవతాకార్యాలకు, మాత్రంమంచిది అధికారులతో వ్యవహరించుటకు, రాజీ పరిష్కారాలకు, ప్రయాణాలకు, సరకులు విడుదలను శుభకార్య నిర్ణయాలకు ప్రతికూలము.

అదృష్ట సంఖ్యలు:-3-5-0

ఆంధ్ర భూమి

కిట్టూగారి ఉత్సాహం

వృద్ధాప్యంలో సైతం శ్రీశైలావనాద కట్టూగారు చూపిస్తున్న దేశసేవా పరాయణత ముచ్చట గొల్పుతున్నది. మొన్నటి జనరల్ ఎన్నికలలో ఓడిపోయి, నరసింగ్‌ఘర్ రాజా ధర్మమా, అని అక్కడి ఉపయెన్నికలో గెలిచారో లేదో పదవికోసం ఆయన ఉత్సాహం ఉరకలెత్తుతున్నది. ఉపయెన్నికలో గెలిచిన ఘనత నిజానికి కట్టూగారిది కాదు; ఆ నియోజక వర్గమైన నరసింగ్ ఘర్‌లో అక్కడి రాజుగారి పలుకుబడి ఘనత అది. రాజుగారు తలుచుకున్నారు, కట్టూగారిని గెలిపించారు. వాస్తవికత అలా ఉంటే, "ప్రజలు ఆదరాభిమానంతో నన్ను ముంచె తివేశారు!" అని మురిసిపోతున్న కట్టూగారి నటనాన్ని ఏమనడం?

అంతటితో ఆగారా అంటే-లేదు. గెలిచిన ఉత్తరక్షణంలో రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నన్ను నాయకుడిగా ఎన్నుకుంటే స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాను" అని పత్రికా ప్రకటన చేశారు. ఆ సంగతి వేరే చెప్పాలా? అన్ని బాధలూపడి ఉపయెన్నిక ఏర్పాటుచేయించి రాజాగారి సహాయంతో గెలిచింది, అందుకోసమేనని అందరికీ స్పష్టంగా తెలుస్తున్నప్పుడు,"ముఖ్యమంత్రి పదవియిస్తే వద్దనను సుమండీ!" అని వేరే చాటించుకోవడమెందుకు? పదవులు నిరాకరించే కాంగ్రెసు నాయకులుంటారని ఎంతటి మందమతో అనుకోడు పదవీ వ్యామోహం లేని కాంగ్రెసు పెద్దలను వెతకడంకన్న శశ విషాణాన్నీ గగనకుసుమాన్నీ వెతకడం మంచిది.

ఎన్నికలో అపజయాన్ని సంతోషంగా స్వీకరించడం ప్రజాస్వామ్యవాదుల ప్రథమ కర్తవ్యం ఒకసారి ఓడిపోనూ వచ్చు యింకొకసారి గెలవనూ వచ్చు. ఉపయెన్నికలో పోటీ చెయడం కూడా నైతికంగా అభ్యంతరకరం కాదు. కాని ప్రజాస్వామ్య విధానంలో కొన్ని నియమాలను పాటించాలిగద; కృతకంగా కావాలని ఉపయెన్నిక సృష్టించి, "పూడల్ రాజులు" చేయొతనిస్తే "ఘనంగా" గెలిచి పదవిలోకి రావడానికి దొడ్డిదారిన ప్రయత్నించడం ప్రజాస్వామ్యమనిపించుకోదు. దేశానికి మార్గదర్శకులం అని చాటి చెప్పుకునే పెదలు అటువంటిపని అసలు చేయకూడదు.

కాని పదవీ తృష్ణ కాంగ్రెస్ పెదలచేత ఎటువంటి పనులనైనా చేయిస్తున్నది సత్సంప్రదాయాలను నెలకొల్పవలసిన వృద్ధ నాయకులు. వయస్సు గడుస్తున్న కొద్దీ చాపల్యాన్ని ఎక్కువ చేసుకుంటున్నారు.

"కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం" అంటే యింతాచేసి యిద్దరు ముగ్గురు వ్యక్తులు వాళ్ళే సత్సంప్రదాయాలకు తిలోదకాలిచ్చి రీతిలో నిర్ణయాలు తీసుకుంటూంటే. యిక వాటిని కాపాడే దెవరు? అధికారపార్టీ చూపిన తోవలోనే ప్రతిపక్షాలు కూడా నడుస్తూంటే ఆక్షేపించి ఏంప్రయోజనం? మద్రాసులోని డి యమ్. కె. స్వతంత్రపార్టీలు అదే పద్ధతిని అనుసరిస్తున్నవి.

రాజరికాలు అంతరించాయి జమీందారీలను రద్దుచేశాము. వాటి స్థానంలో కొత్త జమీందారీలు రాకూడదు. కొత్తరకపు ఫ్యూడల్ వ్యవస్థలు బలపడకూడదు శ్రీ కట్టూగారు ముఖ్యమంత్రి కాకపోతే మధ్యప్రదేశ్‌లో ఆకాశం ఊడిపడుతుందేమో నన్నట్లు అధిష్ఠాన వర్గం ప్రవర్తించడం అవాంఛనీయం అలాగని కట్టూగారు అనుకోవడం సహజం. కాని ప్రజలు అనుకోవడం లేదు. అనుకుంటే మొదట సహజంగా జరిగిన ఎన్నికలలోనే గెలిపించి ఉండేవారు. కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలోనే ఒక వర్గం అనుకోవడం లేదు. వృద్ధ నాయకత్వం యిక నైనా కాలప్రభావం గురించి. ఉదారంగా, స్వచ్ఛందంగా తాము తప్పుకొని తమ తరువాత తరంవారికి చోటిస్తే, శోభస్కరంగా ఉంటుంది.

అమెరికాకు మద్ది సుదర్శనం పయనం

గుంటూరులో వీడ్కోలు

(స్వ. విలేఖరి)

గుంటూరు మే 8

రోటరీ ఇంటర్నేషనల్ మహాసభలో పాల్గొనే నిమిత్తం అమెరికాకు వెళ్ళుచున్న రోటరీ గవర్నరు శ్రీ మద్ది సుదర్శనంగారి గౌరవార్థం భారతవాణిజ్య మండలి కార్యాలయంలో డాక్టరు డి. జగన్నాథరెడ్డి అధ్యక్షతన సభ జరిగింది.

శ్రీయుతులు కె. రామకృష్ణమూర్తి కె. వి. స్వామి, దంటు భాస్కరరావు వి సుబ్బారావు ప్రభృతులు, మాట్లాడుచూ విద్యావాణిజ్య రంగాలకు శ్రీ మద్ది సుదర్శనం గావించిన కృషికి అంజలి ఘటించారు.

అనంతరం శ్రీ మద్ది సుదర్శనం సముచితరీతిగా సమాధానమొసంగినారు.

శ్రీ వి. మృత్యుంజయరావు వందన సమర్పణతో సభ సమాప్తమయింది!

(స్వ. వి)

కలకత్తా సమీపంలో రెండు ప్రత్యర్థివర్గాల మధ్య సంఘర్షణ

ఇద్దరి మృతి: 15మంది అరెస్టు

కలకత్తా మే 28

మొన్నరాత్రి ఇక్కడికి పశ్చిమంగా 16 మైళ్ళదూరంలో ఉన్న సీరాంపూర్ వద్ద రెండు ప్రత్యర్థివర్గాలమధ్య జరిగిన ఘర్షణలో ఇరువురు మరణించారు. మరొకరికి గాయాలుతగిలాయి.

గాయపడిన వ్యక్తిని వెంటనే ఆస్పత్రికి చేర్చారు. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చిన తరువాత 15 మందిని అరెస్టుచేశారు

ఒక బస్సుకండక్టరుకూ, ఒక ప్రయాణికునికి మధ్యప్రారంభమైన తగాదా ఈ సంఘర్షణకు దారితీసిందని పోలీసులు చెబుతున్నారు.

తెలుగులిపి సంస్కరణ సంఘనివేధిక

హైదరాబాద్, మే 8

11-12-1961 తేదీనగల ఆంధ్రప్రదేశ్ అసాధారణ గెజిట్‌లో ప్రచురించిన తెలుగు లిపి సంస్కరణ సంఘం తుది నివేదికలో యీక్రింది తప్పులను సవరించుకోవాలి. 42 వ పేజీలో ఆంధ్రలిపి సంస్కరణములు— తెలుగువర్ణమాల అనే దానితో ప్రారంభమయ్యే పత్రం చివర శీతాండూరి లక్ష్మణాచార్య పేరును చేర్చుకోవాలి. దాన్ని తయారు చేసింది. శ్రీ ఆచార్యాగారే కాని తెలుగు లిపి సంస్కరణల సంఘం కాదు.

43 వ పేజీలో ఆ పత్రంలో ప్రచురించిన హల్లుల విషయంలో జౌత్వాన్ని చేర్చుకోవాలి

ప్రణాళికిమంత్రి పర్యటన

హైదరాబాదు, మే 8

ప్రణాళికలు పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి మే 14 తేదీ ఉ. 10-15 గంటలకు ఇబ్రహీంపట్నం రైలుదేరివెళ్ళి మధ్యాహ్నం 1-1 గంటలకు హైదరాబాదువస్తారు. మే 17 వ తేదీ ఉ 9-15 గంటలకు మేడ్చల్ వెళ్ళి మధ్యాహ్నం 1-15 గంటలకు హైదరాబాదువస్తారు. మే 21 వ తేదీ ఉ 7-30 గంటలకు హైదరాబాద్ నుంచి రైలుదేరి విరాళాబాద్, మామిన్‌పేటలకు వెళ్ళి రాత్రి 9 గంటలకు హైదరాబాద్ వస్తారు. మే 25వ. తేదీ ఉ 6-30 గంటలకు శాండూరుకం రైలుదేరివెళ్ళి అదేరోజు రాత్రి 7 గంటలకు హైదరాబాదు వస్తారు.

అమెరికాలో ఢిల్లీ కళాకారునికి సన్మానం

వాషింగ్టన్, మే 8

వాషింగ్టన్ నగరంలోని హోవర్డ్ యూనివర్సిటీలో లలితకళలు, వాస్తు శిల్పం అభ్యసిస్తున్న యువకళాకారుడు వీరేందర్ చౌదరి తన రంగంలో కీర్తి నార్జిస్తున్నాడు. ఈ 21 సంవత్సరాల వయస్సుగల ఢిల్లీ నివాసి ఆ విశ్వవిద్యాలయ పోటీల్లో పాల్గొంటూ విజయం సాధిస్తున్నాడు

గత డిసెంబరులో వాషింగ్టన్ పోస్ట్ పత్రిక ఏర్పాటుచేసిన క్రిస్‌మస్ కళాప్రదర్శనలో ఆయన రచించిన వాటర్ కలర్ పెయింటింగ్ "విషన్ ఎట్ క్రిస్‌మస్ టైడ్" అత్యుత్తమ చిత్రంగా ఎన్నికకావటంతో ఆయనపేరు అమెరికా నలుమూలలకూ విస్తరించింది.

ఆయన చౌదరి సాధించిన విజయం సామాన్యమైనదికాదు, తమతమవిషయం అరి తేరిన 200 మంది క్రిస్టియన్ కళాకారులకు పైగా పాల్గొన్న ఆ పోటీలో ఆ హిందూ మతస్థుడు క్రైస్తవ అంశ అద్భుతంగా చిత్రించటం గొప్ప విషయం.

తన ఆర్ట్ ప్రొఫెసర్ జేమ్స్ వి. పోర్టర్ క్రిస్‌మస్ గాథను చెప్పిం తర్వాత తనలో ఆ భావం పుట్టుకొచ్చిన దని శ్రీ చౌదరి చెప్పారు. "నాకు తోచిన రీతిని క్రైస్తవ జన్మను ఒక స్వప్నంలా సృష్టించేటందుకు నా స్వీకృతనూ కల్పించాన్ని మేళవించి ఆ చిత్రం రూపొందించాను" అన్నారయన.

ఆయనకు కళలన్నా, కళాశాలలన్నా కొత్తేమికాదు. అమెరికాకు వెళ్ళక పూర్వం పంజాబు యూనివర్సిటీలో రెండేళ్లు, ఢిల్లీ పాలిటెక్నిక్ కాలేజీలో ఒక ఏడాది 'కళ' ప్రత్యేక విషయంగా విద్య నభ్యసించారు.

ఆయన చౌదరి ప్రస్తుతం హోవార్డ్ యూనివర్సిటీలో లలితకళలలో మాస్టర్ వాస్తు శిల్పంలో "బ్యాచ్‌లర్" డిగ్రీల కోసం ఉన్నత నభ్యసిస్తున్నారు. అయిదేళ్ల విద్యకు సమానమైన శిక్షణ అనంతరం ఆయనకు ఆ డిగ్రీలుఇస్తారు. ఢిల్లీ పాలిటెక్నిక్ కాలేజీలో నాను గడించిన విజ్ఞానం, శీఘ్రవృద్ధితో ఆ అయిదేళ్ల విద్యనూ మూడేళ్లలోనే పూర్తి చేద్దామనుకుంటున్నాడు.

పెయింటింగ్. మూరల్ [కుడ్య చిత్రలేఖనం] పెయింటింగ్, పోర్ట్రేచర్ వంటి కళలను ప్రధానవిషయాలుగా శిక్షణ పొందుతున్నారు. ఫైన్ ఆర్ట్‌లో మాస్టర్ డిగ్రీ పొందేటందుకు ఉన్నతస్థాయి శిల్పం, పింగాణి చిత్రలేఖనం. ఉన్నతస్థాయిలతో గ్రాఫిక్స్ గ్రీస్ పెయింటింగు కూడా అవసరము ఉంది వీటిన్నింటిని అభ్యసిస్తున్నాయనీ అయితే ఆయా వర్గాలు కిరణాద్యమైన వర్ణాలకు ఆయన ప్రాముఖ్యతనిస్తాడు హావర్ యూనివర్సిటీలో 100 మందికి పైగా భారతీయులువిద్యనభ్యసిస్తున్నా లలిత "కళలను నేర్చుకొంటున్న విద్యార్థి శ్రీ చౌదరి ఒక్కడే నదితరుల్లోఎక్కువ నుంది మెకానికల్, సివిల్ ఇంజనీరింగు చదువుతున్నారు.

కళ నేర్చుకుంటే వచ్చేదికాదనీ, ఇతరులు విజయవంతంగా ఉపయోగించే సాంకేతిక విజ్ఞాన్ని పరిశీలించి దానితో ప్రావీణ్యత సంపాదించటమే తాను ముఖ్యంగా అభ్యసిస్తున్నానని ఆయన అన్నారు.

"వీటికి మనం ఎలా విధేయుడ్తున్నామో మనసందు సామభూతిగల అధ్యాపకుడు నిమర్శించి చెబుతాడు. కాని, కళాత్మక శక్తి మనలో మంచి ఉప్పొంగితే అని ఆయన విశ్వసిస్తున్నాడు.

యూనివర్సిటి స్టూడియోలు. తన నివాసల్లో ఆయన రచించే చిత్రాలలో ఆశక్తిబాగా కనిపిస్తుంది

ఆయన బహుమతి పొందిన "విషన్ ఎట్ క్రిస్ మస్ టైడ్" తో పాటు ఇతర చిత్రాలను కూడా ఆర్ట్‌స్కూల్లో చాలా మెచ్చుకొన్నారు. వీటిలో "బుద్ధ ప్రీచింగ్" "క్రిస్ట్ అండ్ హిస్ డ్రాన్" కూడా ఉన్నవి.

రష్యా మూడవ రోదసీ యాత్రికుడు

సిద్ధంగా ఉన్నాడని హెర్మన్ టిటోవ్ వెల్లడి

వాషింగ్‌టన్, మే 8

సోవియట్ రోదసీ యాత్రికుడు హెర్మన్ టిటోవ్ వాషింగ్‌టన్‌లో యిచ్చిన ప్రెస్ ఇంటర్‌వ్యూలో పత్రికా విలేఖరులు రోదసీ పరిశోధనల విషయంలో సోవియట్ దేశం అమెరికాలమధ్య సహకారంగురించి ముఖ్యంగా ప్రశ్నలు వేసారు. అటువంటి సహకారం విషయంలో ఉభయ దేశాల మధ్య సంప్రదింపులు అప్పుడే ప్రారంభమైన విషయాన్ని ప్రస్తావిస్తూ ఒక విలేఖరి సోవియట్ అమెరికన్ రోదసీ యాత్రికులు ఒకే రోదసి నౌకలో ప్రయాణం చేయగల అవకాశాల గురించి తన అభిప్రాయం యేమిటని అడిగాడు.

అలా రోదసి యాత్రికులు యొక్కడికి వెళతారన్నది కాదు ప్రశ్న కేవలం పోయినా, కలిసి ప్రయాణం చేయగలరని మాత్రం తాను నమ్ముతున్నానని అన్నారు. ముఖ్యమైన యీ విషయంలో యెక్కువగా యెంతమంది ప్రజలు యెన్ని దేశాలు పాల్గొంటే అంతమంచిదని టిటోవ్ అన్నారు.

రోదసి యాన సమయంలో సోవియట్ రోదసినౌకల కక్ష్యమ, గమనమార్గాన్ని మార్చుటసాధ్యమేనా అని అడిగిన ప్రశ్నకు అవి సాధ్యమేనని టిటోవ్ సమాధానం చెప్పారు

"వోస్తోక్-2"లో తాను రోదసీ యానంచేసి నప్పుడు స్వయంగా దానిని నడిపించానని చెప్పారు. ఇప్పుడు సోవియట్ రోదసీయాత్రికులు తమ నౌక యొక్క గమన మార్గాన్ని కంట్రోలు చేయగలరు. ముందుగా నిర్దేశింపబడినచోట నౌకనుదించగలరు.

సోవియట్ రోదసినౌకలను భూమికి దింపే పద్ధతిని గురించి అనేక ప్రశ్నలు వేయబడ్డారు.

"వోస్తోక్ - 2" రోదసీ నౌకలోని భూమికిదించే వ్యవస్థ అతి ప్రశస్తంగా పనిచేసిందనీ ఇప్పుడు కూడా అది ఉపయోగించటానికి మంచి స్థితిలో ఉన్నదనీ టిటోవ్ చెప్పారు.

అమెరికన్ రోదసీయాత్రికుడు జాన్ గ్లెన్‌తో మీరు యేవిషయాలను గురించి చర్చిస్తారు అని ఒక ప్రశ్న వేయబడ్డది.

ఆ విషయాన్ని గురించి యిప్పుడే యేమీ చెప్పలేనని ఆయన అన్నారు. ఒక ప్రయాణంలో రోదసికిసంబంధించిన అన్ని విషయాలను గురించీ తెలుసుకోవటం అసాధ్యమైన విషయం అందువల్ల మా సంభాషణలు ఉభయులకూ లాభదాయకంగా ఉంటాయని నమ్ముతున్నాను.

అటు తర్వాత సోవియట్ రోదసీ యాత్రికుడు చంద్రమండలానికి యెప్పుడు వయనిస్తాడని ప్రశ్న వేయబడింది.

"సరిగ్గా రోజును నిర్దేశించి చెప్పటం కష్టమైనదని. నలభై సంవత్సరాల క్రితం విప్లవం విజయాన్ని పొంది, కార్మిక వర్గం అధికారంలోకి వచ్చేవరికి మాకు రాకెట్ల పరిశ్రమ మూట అటుంచి, మామూలు మోటారు కార్లు, విమానాల పరిశ్రమలైనా లేకపోయాయి. కాని యీ నలభై సంవత్సరాల్లో, మధ్య యిద్దాలు వచ్చినా కూడా సోవియట్ దేశం బాగా అభివృద్ధి పొందిన దేశాలను, అతికష్టమైన రంగమైన రోదసీ పరిశోధనారంగంలో అధిగమించింది. ఇప్పుడు మాకు గట్టి పునాది ఉన్నది. సోవియట్ సాంకేతిక శాస్త్రం బ్రహ్మాండమైన వేగంతో అభివృద్ధి పొందుతున్నది. అందువల్ల చంద్రమండలానికి సోవియట్ రోదసీ యాత్రికుడు యేసమయాన్నయినా వెళ్ళవచ్చు చంద్రమండలానికి ఒకరిద్దరు పుట్టుటమే గాక పెద్ద యెత్తున ప్రయాణికులు వెళ్లవస్తూవుండటం స్వరలో సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నాను."

రోదసియాత్ర సమయంలో భారీలాహిత్యస్థితి యేర్పడినప్పుడు యెలాగుంటుందో టిటోవ్ తెలియజేశారు.

పంజాబ్‌లో శాంతిదళం కృషి

ఇండియా అనేక రకాల అమెరికన్లను చూచింది. యుద్ధకాలంలో ఇక్కడకు అమెరికన్ సైనికులు, స్వాతంత్ర్య సిద్ధి పిమ్మట రాజనీతిజ్ఞులు ఎందరో అధికారులు వచ్చారు. వారి తరువాత అమెరికన్ సహాయం వచ్చింది. దాని వెంట నిపుణులు వచ్చారు ఇక అమెరికన్ యాత్రికులు ఎప్పుడూ వస్తున్నవారే

ఇప్పుడు చండీగర్‌లోను, లూధియానా పరిసర గ్రామాలలోను, పంజాబు లోని మరికొన్ని పట్టణాలలోను కొత్తరకం అమెరికన్లు మరొకపంథాలో ప్రజాసేవ చేస్తున్నారు. అమెరికా శాంతి దళానికి చెందిన 26 మంది యువజనులు పంజాబు పౌరులతో సమష్టిగా కృషిచేస్తూ తమ విజ్ఞాన అనుభవాలతో ఇతోధిక సుఖజీవితానికి తోడ్పడుతున్నారు.

విద్యావిషయకశిక్షణ, అనుభవం మాత్రమేగల ఈ 26 మంది యువకులు ఒక యువతి నాలుగువేలకు కిత్రం ఇంయాకు వచ్చారు. పన్నెండు గ్రామాలలో ప్రజల జీవనస్థాయి పెంపొందింపచేసేటందుకూ, విద్యావిషయ సాంఘిక స్థాయిలు అభివృద్ధిచేసేటందుకూ వారు సాయపడుతున్నారు

ఆ శాంతి దళానికి చెందినవారు పనిచేసిన కమ్యూనిటీ డెవలప్‌మెంట్, అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ బ్లాకులలోని శ్రామికులు రైతులు తాము పంటలనుసమృద్ధిగా పండించటం, ఎక్కువ సరుపాయాలుగల గృహాలు నిర్మించటం నేర్చుకున్నామని చెల్లడించారు.

స్థానిక పరిస్థితులకు అలవాటుపడి" గ్రామీణులుగా జీవించి అక్కడి వారితో తామొకరుగా కలసి మెలిసి ఉండటం మూలంగా ఆ శాంతిదళం విజయం సాధించింది. శాంతి దళానికి చెందిన వ్యక్తిగత సేవకులు గ్రామీణులు నివసించే గృహాల్లోనే ఉండి. వారి జీవిత స్థాయినే అలవరుచుకొని. వారి భాషలోనే మాట్లాడ మొదలిడారు.

ఆ సేవకుల్లో హెర్బర్ట్ హాఫ్‌రిట్జ్ లూధియానా దగ్గరి గిల్ గ్రామంలో వ్యవసాయ వ్యవసాయ శాస్త్రాలను వ్యాపారరీత్యా లాభసాటిగా ఉండటమెలాగో రైతులకు బోధించారు. స్వచ్ఛంద సేవకుడికి ఉండవలసిన అర్హతలన్నీ ఆయనలో బాగా కనిపిస్తవి.

పెన్సిల్వేనియా స్టేట్ యూనివర్సిటీలో భూపారసం శాస్త్రం. దానికి సంబంధించిన వ్యవసాయ విషయాలలో ప్రత్యేక శిక్షణ సాధించిన శ్రీ హాఫ్‌రిట్టు లూధియానాలోని వ్యవసాయ కళాశాల దగ్గర జాగ్రాన్ అనే పోయే రోడు ప్రక్కనేఉన్న (శాంతిదళం) హాస్టల్లో మరో ఏడుగురు స్వచ్ఛంద సేవకులతో నివసిస్తున్నారు.

ఆయన ఉదయాన 9 గంటలకు సైకిలుమీద బయలుదేరి లూధియానా పరిసర ప్రాంతాలలోని 15గ్రామాలను వరుసక్రమంలో సందర్శిస్తుంటారు. మధ్యాహ్న భోజనానికి బసకు తిరిగి వెళ్ళటానికి వీలుండక పోవటంచేత, తనవెంట పొద్దున పూటే తీసుకునివెళ్ళి చెట్ల నీడక్రింద ఇతర పంజాబీ రైతులతో కలిసి భోంచేస్తారు.

శ్రీ హాఫ్‌రిట్టు తయారుచేసిన వ్యవసాయ ప్రణాళిక ననుసరించి పంటలను పండించిన గ్రామీణులు తమకుతక్కువ లాభాలు వచ్చినట్లు తెలుసుకున్నారు. తమ పొలాలు కేవలం జీవనోపాధికోసం కృషిచేయవలసిన శక్తులుమాత్రమే కావని తెలుసుకున్నారు. హాఫ్‌రిట్టు పటాలు, ప్రణాళికలకు మూలంగావ్యవసాయవద్ధతుల్లోనూ, గింజల రాలుబడిలోనూ మార్పు కనిపించినది.

రైతులకు విద్య నేర్పటంలో హాఫ్‌రిట్టు మటకుడని ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లు పంజాబీ ఇంకా సరిగ్గా రాలేదు. అందుచేత ఇంగ్లీషు వచ్చిన ఇద్దరు విద్యార్థులు దుభాషీలుగా సహాయ పడుతుంటారు. భారతీయ బాలలకు బోధించటం తన కేలా ఉన్నదనే ప్రశ్నకు మిసెస్ కైరన్స్ "పిల్లలందరూ ఒకటే" అని చిరునవ్వుతో జవాబు చెబుతుంది.

షికాగో నగరవాసి నీగ్రో నొమెని రాబిన్సన్ పాటియాలా దగ్గర ఉన్న షెయిక్‌పూర్ గ్రామంలో గృహనిర్మాణ పథకంలో పనిచేస్తున్నారు. వాస్తు శిల్పంలో బి.ఏ. సిటీ ప్లానింగులో ఎమ్. ఏ డిగ్రీలు పొందిన శ్రీ నొమెనీ ఆ గ్రామంలోని (సరైన ఇళ్లలో నివసించని) వారందరకూ సమూనా గృహాలు నిర్మించుకోవటం నేర్పుతున్నారు. ఆయన షెయిక్‌పూర్‌లో ఇంకో మూడు నెలలు మాత్రమే ఉండి అటుపిమ్మట మరో ఉద్యోగంలోనికి వెళ్తారు. షెయిక్‌పూర్ పథకం ఒక ఏడాదిపాటు పడుతుందని ఆయన అనుకుంటున్నారు ఆ గ్రామీణులకు" వారేంచేయాలో నేర్పితే అవని వారే పూర్తిచేసుకోగలరు"ని అన్నారు.

"మాకు భాష రాకపోవటం కొంత అడ్డంకుగా ఉన్నా గ్రామస్థులందరూ ఎంతో కొత్తవిషయాలు నేర్చుకొన్నారు వారావని కొనసాగించగలరని నేను నివ్వసిస్తున్నాను" అని చెప్పారు.

పాల్ బర్మీస్టర్, రాబర్ట్ మిచల్ లూధియానా వ్యవసాయ కళాశాలలో పనిచేస్తున్నారు. పంజాబీ రైతులకు మేలురకం వ్యవసాయ పనిముట్లను వారు తయారు చేస్తున్నారు" ఈ పనిముట్లను వాణ్యంగా తయారు చేసేటందుకు కర్మాగారా నిర్మిస్తున్నాం" అన్నారు రైతులు పనిముట్లు మరమ్మత్తు చేసుకుంటూ గ్రామాలలో పర్యటించేందుకు ఒక సంచార కార్ఖానా కూడా వారు నిర్మిస్తున్నారు.

లూధియానా సరిసల ప్రాంతాలో ఉన్న శాంతి సేవ హాస్టల్ నుంచి (వేరంగి) ఉదయం పూట 8 మంది అమెరికన్ యువకులు సైకిళ్ల మీద బయటకు వెళ్లటం చూచినప్పుడు గానీ లేదా వారి సహకార్య కర్తలు 18 మంది ఆదే ఉత్సాహంతో వేరే పట్టణాలు, పల్లెల్లో పని చేయటానికి వెళ్ళటంచూచినప్పుడు గానీ మీకు ఆ గ్రామాలలో కాలాలు, అంతర్జాతీయ సహకారంతో ఒక విప్లవం హడావిడి ఏమీ లేకుండా జరుగుతున్నట్లు తోస్తుంది.

భారతీయ కర్షకుడు ఉత్తమ జీవితం అనుభవించేటందుకు శాంతి సేవకు సంబంధించిన స్వచ్ఛంద సేవకుడు తన శక్తి సామర్థ్యాలు వారపోస్తూ! అదే సమయంలో సుహృద్భావాన్ని పెంపొందించేస్తూ ఇలాంటి వాటిలో అమెరికాకు గల శ్రద్ధను చెల్లడిస్తున్నాడు. మరో సంస్కృతికి చెందిన ప్రజలతో స్నేహితుడుగా, సహకార్య కర్తగా పనిచేయటం వలన తాను అనుభవజ్ఞుడయ్యా ప్రెసిడెంటు కెనెడీ అన్నట్లు—"సమస్త ప్రజల సంక్షేమం, దేశాలమధ్య అవగాహన అభివృద్ధి చేయటం"లో తోడ్పడుతున్నాడు.

భద్రతా మండలిలో తిరిగి కాశ్మీర్ చర్చ

వచ్చే జూన్‌లో సమావేశం ఏర్పాటు చేసే సూచన

ఐక్యరాజ్యసమితి, మే 8

వచ్చే జూన్‌నెలలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికిముందు ఎదోఒక సమయంలో కాశ్మీర్ సమస్యను చర్చించే నిమిత్తం భద్రతామండలిసభ తిరిగి ఏర్పాటుచేయబడ గలదు.

భద్రతామండలి తిరిగి దుమారం లేవదీయడంకోసం పాక్ వర్గాలు అప్పుడే ప్రచారం జోరుగా సాగిస్తున్నాయి. వచ్చేవత్సరం దినాలలోపుగా, కాశ్మీర్ సమస్యను చర్చించడానికి మరొక సమావేశం ఏర్పాటు చేయబడగలదని భద్రతామండలి సభ్యులు 11 మందిలోను ఏడుగురు పాకిస్తాన్‌కు ఒట్టువేసి వాగ్దానం చేశారని తొలివార్తలు తెలుపుతున్నవి. కాని ఆ తదుపరి అందిన సమాచారాన్నిబట్టి జూన్ నెలలో జనరల్ అసెంబ్లీ సమావేశానికి ముందు ఏదో ఒకసమయంలో భద్రతామండలి తిరిగి సమావేశం కావచ్చునని తెలుస్తున్నది.

లండన్ మే 7

నాటో కూటమికి అణ్యస్త్రేతర రాకెట్ల [illegible] అప్పయిచనున్నదని బ్రిటిష్ అమెరికాలు త్వరలో అందిం బ్రిటిష్ విదేశాంగాశాఖా వ్యవహారాల శాఖామంత్రి లార్డ్ హోమ్ నిన్న ఇక్కడ తెలిపారు.

లార్డ్ హోమ్ రక్షణ శాఖా మంత్రి హెరాల్డ్ వాట్‌కిన్‌సన్‌తో కలిసి ఏథెన్సులో నాటో దేశాల రక్షణశాఖా మంత్రుల సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చారు విమానాశ్రయంలో విలేకరులతో ముచ్చటిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలిపారు

శ్రీకాకుళం జిల్లాలో ఎస్టేట్లు

హైదరాబాదు, మే 8

శ్రీ కాకుళం జిల్లాలోని యీ దిగువ ఎస్టేట్లకు అడ్వాన్స్ నష్ట పరిహారంగా ప్రభుత్వం తరపున శ్రీ కాకుళంలోని జిల్లా జడ్జి ఎస్టేట్ల ఉపసంహరణ న్యాయస్థానంలో యీ క్రింది మొత్తాన్ని తమ డిపాజిట్ చేసినట్లు పైరెక్టరు తెలుపుతున్నారు

పాలకొండ తాలూకా-కావరవల్లి రూ. 31 897.00 శ్రీ కాకుళం తాలూకా, లొట్టిలిపేట రూ 6 92900 పార్వతీపురం తాలూకా, చిలకం రూ. 37,662 00 చీపురుపల్లి తాలూకా లావిడం రూ 12 652.00

ఆల్జీర్స్, మే 8

ఆల్జీరియా యుద్ధవిరమణ జరిగిన మార్చి 19 వ తేదీనాటిమంచి ఆల్జీరియాలో విధ్వంసక చర్యలను మొత్తం 3,548 మంది మరణించినట్లు వివరాలు తెలియవచ్చాయి.

రష్యా అణ్యాస్త్ర పరీక్షలు పునః ప్రారంభించే సూచన

టోక్యో, మే 8

పసిఫిక్ ప్రాంతంలో అమెరికా అణ్యస్త్రపరీక్షలను జరుపుతున్న కారణంగా రష్యాకూడా పునః ప్రారంభించ నున్నట్లుగా మాస్కో రేడియో జపాన్‌కై చేసిన రేడియో ప్రసారంలో పేర్కొన్నది.

అమెరికా దుడుకు తనాలకు ప్రతిపుటన లేకుండా పోరాదని రష్యా భావించిదం నటి సహజమేనని కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

భూగర్భంలోనైనా లేక ఏ వింధగానైనా సరే అమెరికా బ్రిటన్‌లు అణ్యస్త్ర పరీక్షలను పూనుకొంటె రష్యా కూడా పరీక్షలను పునః ప్రారంభించగలదని కృశ్చేవ్ గత నెలలో మార్యిలనైకు తెలిపాగు

అణ్యస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందంపై సంతకాలు చేయవలసిందిన్నీ మార్షల్ విజ్ఞప్తికి సమాధానంగా పంపిన సుదీర్ఘ లేఖలో కృశ్చేవ్ ఈ విషయాన్ని పేర్కొన్నారు.

కలకత్తా, మే 7

భారత విమాన దళానికి చెందిన ఒక డకోట విమానం నేటి ఉదయం నాగాలాండ్ ప్రాంతంలోని ఒక పర్వతం ప్రక్కన కూలిపోగా, విమాన పోదకుడు సహాయ పోదకునితో సహా విమాన సిబ్బంది మొత్తం 8 మంది మరణించినట్లు అనుమానిస్తున్నారు. ఈ ప్రాంతంలో ప్రజలకు ఆహారాన్ని సరఫరా చేయడానికై విమానం అక్కడికి వెళ్ళింది.

రాజమండ్రి పేపర్ మిల్లు

లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మే 8

రాజమండ్రిలోని ఆంధ్రపేపరు మిల్లును లిమిటెడ్ కంపెనీగా మార్చుటకు నిన్న ఉదయం జరిగిన రాష్ట్రమంత్రుల సమావేశంలో నిర్ణయించబడింది. ఈ విధంగా కొత్తగా మార్చబడిన సంస్థలో ప్రజలు సహకరించడంలో అవకాశాలు ఉన్నాయని ప్రభుత్వాధికారి తెలియజేశారు

నిన్న ఉదయం యిక్కడ రాష్ట్రమంత్రుల సమావేశం జరిగింది. ఆసమావేశంలో రాజమండ్రి ఆంధ్రపేపరు మిల్లుస్ లిమిటెడ్ కంపెనీగా మార్చుటకు నిర్ణయించడం జరిగింది.

కొత్తగా స్థాపించబోవు లిమిటెడ్ కంపెనీలో కొందమంది పాలొనడానికి అవకాశం ఉంటుందని ప్రభుత్వాధికారి పత్రికలవారితో చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రపేపరుమిల్సు భాద్యత ప్రభుత్వానిదే అయివుంది.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక అభివృద్ధి కార్పొరేషను కేంద్ర గూడూరులోని ప్రభుత్వ పింగాణీ గ్లాసు ఫ్యాక్టరీలను ప్రభుత్వం తీసుకోవాలనే నిర్ణయాన్ని మంత్రుల సమావేశంలో మార్చబడింది ఆ రెండు ఫ్యాక్టరీలు వెనుకటివలెనే నడుపబడతాయి

అల్వీస్ మెట

గుల్జారీ సంఘానికి అయోమయ స్థితి

హైదరాబాద్ మే 8

శ్రీ ఎన్. డి గుల్జారీనాయకత్వాన నియమించ బడ్డ కృష్ణా గోదావరి నదీ జలాల సంబంధాల సిఫార్సు లేవైనప్పటికి ప్రస్తుతముండే పరిస్థితుల్ని బట్టి పదో ఒక కారణంగా యీ సంఘం యిటీవల ఉదక మండలంలో జరిపిన సమావేశంలో తమ తమ అభిప్రాయాలను యీ సంఘం తిరస్కరించిందని దక్షిణ మండలంలోని రాష్ట్ర ప్రభుత్వాలు ఒక నిదమైన అసంతృప్తి కలిగి ఉన్నట్లు కనిపిస్తున్నాయి. గుల్జారీ సంఘం ఉదక మండలంలో రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులతో అంతిమ చర్చలు సాగించింది. వచ్చే జూలైలో కేంద్రానికి యీ సంఘం తన నివేదికను సమర్పిస్తుంది. జరిగిన సమావేశం అంతిమ సమావేశం గనుక రాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ హక్కుల్ని కలబెట్టుకునే ఉద్దేశంతో చాలా అనుభవజ్ఞులైన అధికార్లను. యింజనీర్లను చర్చల్లో పాల్గొనేందుకు పంపించాయి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధులుగా పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్ కార్యదర్శి, చీఫ్ ఇంజనీర్లు పనిచేశారు

ఈ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు గుల్జారీ సంఘం భేదా, ప్రాయాలు కలిగి ఉండిన ఒక ప్రధాన సమస్య నాగార్జున సాగర్ ప్రాజెక్టు తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టుల ద్వితీయ స్థాయిలకు సంబంధించింది.

ప్లానింగ్ కమిషన్, సెంట్రల్ వాటర్ అండ్ పవర్ కమిషన్ వారు సూచించిన విధంగా ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా యీ రెండు పెద్ద ప్రాజెక్టుల అభివృద్ధి రెండు భాగాలు విభజించి అంత కాలం వరకు జరపడం కూడదని ఆంధ్ర ప్రతినిధుల వాదం. నాగార్జునసాగర్ ఆనకట్ట సంపూర్ణ విభాగ నిర్మాణానికి హెడ్ స్లూయిజెస్, టన్నెల్, బ్రాంచెలు నేత్ పనులు వంతెనలు మొదలైన వాటితోసహా నిర్మాణానికి అయే మొత్తాల అంచనాలను కేంద్రం ఆమోదించిందని ఆ పైన అంచనాల్లో బ్లాక్ తెవెలింగుకు భూమి సర్వేలకు కూడా ప్రత్యేకంగా స్థానం కల్పించబడిందని కూడా అంటారు వాళ్ళు. కాబట్టి ప్రజాశిక సంపూర్ణంగా ఉపయోగ పడేదని యీ ప్రాజెక్టుయొక్క అంతిమ స్థాయికి సంబంధించిన అర్థిక విషయిక ఆమోదం కూడా అయిందని వాళ్ళ వాదం భాగార్జున సాగర్ ద్వితీయ స్థాయిని నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల జాబితాలో చేర్చవలసిందిగా యీ సంఘాన్ని ఆంధ్ర ప్రతినిధులు కోరి అభ్యర్థించారు. ఈ సలహాకు సంఘం అనుమతిని తెలియ జేసింది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ ప్రాజెక్టుల ద్వితీయ స్థాయిలను కార్య కలాపాలను కొనసాగించేందుకు భారత ప్రభుత్వం అనుమతి పొందిన ప్రాజెక్టులుగా పరిగణిస్తూ అలాగానే నివర్గీకరించవలసిందిగా ఆంధ్రప్రతినిధులు తమహక్కుల్ని కోరి అడిగారు కాని సంఘం యీ అభిప్రాయానికి భిన్నంగా ఉండింది తమిళనాడులో నీటి పారుదల కు. మద్రాసు నగరంలో త్రాగునీటి కోసం కృష్ణానదీజలాలను తమిళనాడుకు మరలించవలసినంత మద్రాసు ప్రభుత్వంపు యత్నించినట్లు అర్థమౌతున్నది మైసూర్ ప్రతినిధులు యీ అభిప్రాయాన్ని గట్టిగా వ్యతిరేకించారు. వాళ్ళ వాదమేమిటంటే యిప్పటికే ప్రతిపాదించిన బడ్డ కృష్ణానదీ ప్రాజెక్టులకే ఉన్న నీళ్ళు చాలవని. యీ అభిప్రాయాన్ని ఆంధ్ర ప్రదేశ్ బలపరిచింది కృష్ణా నదీజలాలను ప్రధానంగా శక్తుల్ని కృష్ణతోసం. పశ్చిమ కనుమల గుండా మళ్ళించే పథకాలను చాదావు తొమ్మిదింటిని మహారాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. ఆంధ్ర ప్రతినిధులు యీ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. పీఠభూమిలో నీటి పారుదలకి జలాల అవసరత ఉండడంవల్ల మహారాష్ట్ర ప్రభుత్వపు కోర్కెను అంగీకరించడం సాధ్యం కాదనే ఆంధ్ర ప్రతినిధుల అభిప్రాయాన్ని మైసూరు మద్రాసు మధ్య ప్రదేశ్ ప్రతినిధులు బలపరిచారు.

వివిధ రాష్ట్రాల ప్రతినిధులు ప్రదర్శించిన విభిన్న రీతులు గుల్జారీ సంఘానికి ఒక చిక్కు సమస్యను తెచ్చి పెట్టాయి. కాని యీ సంఘం తన సిఫార్సులను ఒక నిష్పాక్షిక దృష్టితో చేస్తుందని అనుకుంటున్నారు ఈ సంఘపు సిఫార్సులకు మూలంగా సాంకేతిక విషయ సేకరణ వలన తేలినవి విషయాలు అయోమోట్లకు వెళ్ళి జరిపిన పరిశోధనల వలన తేలిన విషయాలు ఉంటాయి. పథేన్

ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ

న్యూఢిల్లీ, మే 8

ఖాయిలా పడిన పరిశ్రమల పునరుద్ధరణ కు ఆర్థిక సహాయం అందించే పథకం ఈ నెల 15 నుండి అమలు జరుగుతుంది. ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందే అర్హత కలిగిన సంస్థలు ఆర్థిక సహాయం కోసం ఈ నెల 15 నుండి దరఖాస్తులు పంపవచ్చు. ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందే అర్హత కలిగిన సంస్థలు ఆర్థిక సహాయం కోసం ఈ నెల 15 నుండి దరఖాస్తులు పంపవచ్చు. ఈ పథకం కింద ఆర్థిక సహాయం పొందే అర్హత కలిగిన సంస్థలు ఆర్థిక సహాయం కోసం ఈ నెల 15 నుండి దరఖాస్తులు పంపవచ్చు.

'కోరితే నాయకత్వం స్వీకరిస్తాను'

మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి కట్జూ ప్రకటన

భోపాల్, మే 8

శాసన సభ కాంగ్రెస్ పక్షం తిరిగి తనన్ను నాయకుడుగా రమ్మని ఆహ్వానించినట్లయితే "నేను తప్పకుండా తిరిగి వస్తా" నని మధ్యప్రదేశ్ మాజీముఖ్యమంత్రి డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ నేడు పేర్కొన్నారు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుని విషయం పార్టీయే నిర్ణయించుకొనవలసిన విషయమని శ్రీ కట్జూ పత్రికా విలేకరుల ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

సాధారణ ఎన్నికలలో ఓడిపోయిన డాక్టర్ కట్జూ నరసింగ్‌గర్ నియోజక వర్గం నుండి జరిగిన ఉపఎన్నికలలో గత వారమే రాష్ట్ర శాసనసభకు ఎన్నికైనారు

రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో వోటు వెయ్యటానికి. రాష్ట్ర శాసన సభకు తనను ఎన్నుకొన్న నరసింగ్‌గర్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞత తెలపటానికి తమ భూపాల్ వచ్చినట్లు కట్జూ తెలియజేశారు. ఈ ఉపఎన్నిక ఒక పెద్ద అనుభవమని ప్రజల ఆదరాభిమానాలు తమ ముంచెత్తాయని కట్జూ అన్నారు (పి.టి.ఐ.)

రష్యాలో మైసూరు గవర్నర్ పర్యటన

లెనిన్‌గ్రాడు మే 8

సోవియట్ భారత దేశాల విజ్ఞాన శాస్త్ర వేత్తలమధ్య సృజనాత్మక సంబంధాలకు మంచి భవిష్యత్తు ఉన్నదనీ, యీ సంబంధాలు ఉభయ దేశాలకూ లాభ ప్రదంగా ఉంటాయనీ భారతీయ తక్షశాస్త్రవేత్త జయచామ రాజేంద్ర వడయార్ గత నెల 29వ తేదీన లెనిన్‌గాడ్ మంచి బయలు దేరుతూ అన్నారు.

విజ్ఞాన శాస్త్ర వేత్తలతో సహా ప్రపంచ ప్రజలందరూ శాంతిని కాంక్షిస్తూన్నారు. అందువల్ల వారు అణ్వాయుధ పాటవ పరీక్షలను సహింపలేరు. మానవజాతి శాంతిని పాదించి తీరగలదని నేను నమ్ముతున్నాను సోవియట్ ప్రజలు శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని తాను కాంక్షిస్తున్నట్టు జయచామ రాజేంద్ర వడయార్ అన్నారు.

లెనిన్‌గ్రాడ్‌లో ఒకరోజు ఉన్న సందర్భంలో మైసూరు గవర్నర్ జయచామ రాజేంద్ర వడయార్ సోవియట్ ప్రాచ్య విద్యాధ్యయన వేత్తల సభలో "నాగరికత, సంస్కృతుల గురించి భారతీయాభిప్రాయం" అన్న విషయాన్ని గురించి మాట్లాడారు

సభానంతరం జయచామ రాజేంద్ర వడయార్, భారత దేశంలోనూ, తదితర ప్రాచ్య దేశాల్లోనూ ప్రాచీన కాలంలో వర్ధిల్లిన రష్యన్లు సేకరించిన వ్రాతప్రతులను పరిశీలించారు. ప్రముఖ సోవియట్ ప్రాచ్య విద్యాధ్యయన వేత్తలు బొబొజిన్ గవుకోవ్ అంద్రీ కొనొనోవ్‌లు, సంస్కృత పండితుడు వ్లాదిమీర్ కల్యలోవ్‌లతో కలిసి మాట్లాడారు.

ఎకడ మీషియన్లు షెర్బత్కిన్ నికన్ని కోవ్‌ల గ్రంథాలూ, అర్థశాస్త్రం రష్యన్ అనువాదం, పాలెస్ చిత్రకారులు రంగులు వేసిన ఒకపటేటి మైసూర్ గవర్నర్ బహూకరింపబడ్డాయి.

లెనిన్ గ్రాడ్‌లో జరుగుతున్న ప్రాచ్య విద్యాధ్యయన పరిశోధనల గురించి జయచామ రాజేంద్ర వడయార్‌కు తెలియ జేయబడింది, సోవియట్ పరిశోధకులు భారత దేశపు ప్రాచీన సంస్కృతిని గురించి గాక, ఆధునిక చరిత్రనూ. సాహిత్యాన్ని గురించి కూడా తెలుసు కోవటం ముదావహమని మైసూర్ గవర్నర్ అన్నారు.

అఖిలభారత యువజన కాంగ్రెసు సమావేశం

తిరుపతిలో ఏర్పాట్లు అర్థికమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు మే 8

అఖిలభారత యువజన కాంగ్రెసు అయిదవ సమావేశం తిరుపతిలో సెప్టెంబరు నెలలో జరుపడానికి ప్రయత్నాలు చురుగ్గా జరుగుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ అవతరణ తర్వాత అఖిలభారత యువజన కాంగ్రెసు సమావేశం యిక్కడ జరగడం యిదే మొదటిసారి. భారతదేశ మొత్తంమీద నుండి యిరత దేశాలనుండి మొత్తం అయిదువేల ప్రతినిధులు పాల్గొనవచ్చునీ. వారికే యీ సందర్భంలో క్రీడా వినోదాలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుప బడతాయని అధ్యాన సంఘ సలహా కమిటీ అధ్యక్షులైన ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి చెప్పారు

దేశాభివృద్ధికై ప్రతి దేశంలోను కొంత కార్యశక్తిని యువకులకు అప్పగించాలనీ భావి దేశ సౌభాగ్య కృషికై వారు ముందడుగు వేయాలనీముఖ్యంగా భారత దేశంలో పంచవర్ష ప్రణాళికల వలన దేశ ఆర్థిక పరిస్థితి పరిధిగా దేశ సౌభాగ్యానికి పుష్కలంగా పడుతున్నది తెలుసు కోవలసిన కార్యత ముఖ్యంగా యువకులమీద వున్నదని కూడా శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

అఖిల భారత యువజన కాంగ్రెసు సమావేశాన్ని జయప్రదం చేయడానికి విరివిగా విరాళాలు యిచ్చి ప్రోత్సహించ వలసిన కార్యత అందరిదైవున్నదని శ్రీ రెడ్డి చెప్పారు.

బాగ్దాద్‌లో నీటిపారుదల ప్రాజెక్టు

బాగ్దాద్ మే 8

దాదాపు 1,560,000 ఎకరాల భూమిని వ్యవసాయానికి అనువుగా ఉండేట్లు చేసే ఒక ప్రధాన నీటిపారుదల ప్రణాళిక త్వరలానికి ప్రసిద్ధిచెందిన కిర్కుక్ వద్ద కొనసాగించబడుతున్నది. యీ ప్రాజెక్టువల్ల లాభపొందే ప్రాంతమంతా చాలా సారవంతమైన భూభాగంగా పరిగణించబడుతున్నది డోకన్ ఆనకట్టనుంచి యీ ప్రాజెక్టు జలాన్ని ఉపయోగిస్తుంది. ఇది అరగాలంపేటి లెస్సర్ జాబ్ నదిపైన ఒక ఆనకట్ట కొన్ని కాలువలు నిర్మించాల్సి ఉంటుంది. బ్రిటిషు ఇంజనీర్లు యీ ప్రాజెక్టును పరిశీలిస్తూ దీనికి పథకాన్ని తయారుచేస్తున్నారు. కాంక్రీటు నిర్మాణానికి సంబంధించిన 2,500.000 దినార్లగుత్త ఒక జర్మనీ కంపెనికి యివ్వబడింది.

థాయ్ రైల్వేలకు జర్మనీ ఋణం

బాంగ్‌కాక్, మే 8

యిటీవల థాయ్ ప్రభుత్వ రైల్వేల శాఖవారికి జర్మనీకి చెందిన క్రెడిటాన్ స్టాల్టు పాక్కుఫర్టు సంస్థ ప్రతినిధులకు విధ్య జరిగిన రాయబారుల ఫలితంగా ఒక ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం థాయ్‌లాండులోని రైలు మార్గాల విస్తరణ కోసం జర్మనీ బ్యాంక్ థాయ్‌లాండుకు దాదాపు 44 000,000ల డిమార్కులను ఋణంగా యిస్తుంది.

(ప. ప. ఎస్. ఎస్.)

నదీజలాలపై అఖిల పక్ష మహాసభ కార్యవర్గ సమావేశం

ఈ నెల 11న విజయవాడలో ఏర్పాటు

హైదరాబాద్, మే 8

నదీజలాలపై అఖిల పక్ష మహాసభ కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశం ఈ నెల 11వ తేదీన ఉదయం 9 గంటలకు, విజయవాడ థియొసాఫికల్ లాడ్జిలో జరుగుతుంది.

రీంనగర్‌లో ఉద్రూసదస్సు సందర్భంగా ఇందారం దేశముఖ్ శ్రీ రాజా వెంకటముత్యంరావు మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలిఖాన్‌కు విందుచేసినప్పటి దృశ్యం.

నిరాయుధీకరణ సమస్య

జెనీవా సభలో రష్యా అమెరికాల ఆరోపణ ప్రత్యారోపణలు

జెనీవా, మే 7

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై చర్చలలో ప్రతిష్టంభన ఏర్పడడానికి కారణం నీవంటే నీవని, రష్యా అమెరికాలు నేడు జెనీవాసభలో పరస్పరం నిందించుకున్నవి

అమెరికా ప్రతినిధి శ్రీ ఆర్థర్. డీన్ సమావేశంలో మాట్లాడుతూ రష్యా గత సెప్టెంబర్‌లో అణ్వస్త్ర పరీక్షలను జరపడంవల్లనే ఇప్పుడు తన దేశం పసిఫిక్‌లో తప్పనిసరిగా పరీక్షలు జరుపవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. చిత్తశుద్ధితో సంప్రదింపులు సాగిస్తే తటస్థ రాజ్యాల రాజీపథకాన్ని ఆదారంగా చేసుకొని నిరాయుధీకరణను సాధించగలమని కూడా ఆయన అన్నారు.

రష్యన్ విమానికులచే కొత్తప్రమాణాల స్థాపన

మాస్కో, మే 8

సోవియట్ వైమానికులు వి. పెదతోవ్, జి. బుర్యనోవ్‌లు సాధించిన విజయాలు ప్రపంచ ప్రమాణాలుగా నమోదు చేయబడాయని అంతర్జాతీయ వైమానిక క్లబ్బుకు సోవియట్ దేశం తెలియజేసింది.

అక్టోబరు 7 వ తేదీన వి. పెదతోవ్ ఇ 166 జెట్ విమానాన్ని వంద కిలోమీటర్ల వలయంలో గంటకు 2 401 కి లోమీటర్ల చొప్పున తిప్పారు. అమెరికన్ వైమానికుడు డి. డేవిస్ యిదివరకు స్థాపించిన ప్రమాణాలోనికి యిది 1688 మీటర్లు యెక్కువ.

1961 ఆకురాలు కాలంలో పైలెట్ జి. బుర్యనోవ్ నాయకత్వంలో కొందరు వైమానికులు కొన్ని ప్రపంచ ప్రమాణాలను స్థాపించారు. ఐదు టన్నులబరువుతో 1 000 కి లోమీటర్ల వలయంలోగంటకు 875.86 కి లోమీటర్లు వయనించటం అలాంటి ప్రమాణాల్లో ఒకటి, ఐదు టన్నుల బరువుతో 14,062 మీటర్ల యెత్తుకు యెగరటం, పది టన్నుల బరువుతో 12783 మీటర్లు యెత్తుకు యెగరడం వదహేను టన్నులతో 11 997 మీటర్ల యెత్తుకు యెగరటం లాంటి ప్రమాణాలు కూడా వాటిలో వున్నాయి.

టాక్సీ అపహరణ నేరంపై డ్రయివర్ అరెస్ట్.

నగరంలో ఒక నవాబ్ భవనంలో ఈ కారు ఉంచబడగా నేరస్తుని వద్దనుండి దీనిని పోలీసు వశపరచు కొన్నారని తెలుస్తున్నది.

జహీర్ అహమ్మద్ ఖాన్ అతని సోదరుడు హరిబజన్ సింగ్‌కు చెందిన టాక్సీ కారును నడుపు తున్నట్లు ఆరోపించబడింది. జహీర్ సోదరుడు తప్పించుకు పారి పోయినాడు.

దొంగ సామానులు తీసుకునే ఒకరి వద్ద కాకట్టు ఉంచబడిన మోటార్ మీటర్ కూడా పోలీసులు స్వాధీన పరచుకున్నారు.

సెంట్రల్ క్రైమ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ చందన్ సింగ్ దర్యాప్తు జరుపుతున్నారు.

కలకత్తా లైబ్రరీకి కానుకగా ఎలిజబెత్ రాణి ఫోటోలు

లండన్, మే 6

కిందటి సంవత్సరం భారతదేశంలో రాణి పర్యటనను వివరించే ఫోటోలు జూన్ ఆఖరులో కలకత్తాకు వస్తవి విక్టోరియా మెమోరియల్‌కు ఆ ఫోటోలను రాణి బహూకరించిన సంగతి తెలిసినదే.

ఒక్కొక్క ఫొటో 10 అంగుళాల పొడవూ 9 అంగుళాల వెడల్పూ ఉంటుంది-మొత్తం 18 ఫోటోలు పేటెని 10 అడుగుల వెడల్పూ 7 అడుగుల ఎత్తు [మహాగనీ] పేటికలో అమర్చారు పేటిక వెనుక రాణి సొంత చిహ్నం "ఇ" అక్షరమూ, ఒక గులాబీ ఉంటవి.

లింగంపల్లికి మునిసిపల్ కమిషనరు రాక

హైద్రాబాదు, మే 8

మునిసిపల్ కమిషనరు శ్రీ ఎం. లోకనాథం ఆరోగ్యశాఖాధికారి, పట్టణ ఇంజనీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులతో కలసి లింగంపల్లి నియోజకవర్గాన్ని చూసారు. అచ్చటిఅభివృద్ధి విషయంలో తగు శ్రద్ధ వహించవలసిందని, దానికి సంబంధించిన ఉద్యోగులతో కమీషనరు చెప్పారు.

ఆ నియోజకవర్గ మునిసిపల్ కౌన్సిలరు శ్రీ జగ్జీవన్ ప్రసాద్ కూడ వారి వెంట వున్నారు.

సూయజ్‌లో భారతనౌకకు అగ్నిప్రమాదం

కైరో, మే 8

ఇండిండియన్ స్టీమ్ కు షిప్‌కంపెనీ వారికి చెందిన ఒక వ్యాపార నౌక మొన్న సూయజ్ వద్ద అగ్ని ప్రమాదానికి గురియైంది.

సూయజ్ కాలవ అధికారులు వెంటనే అగ్నిప్రమాదక దళాలను తరలించి. ప్రమాదాన్ని నివారించారు.

చైనాలో మళ్ళీ కరువుసూచనలు

హాంకాంగ్, మే 8

చైనాలోని పలు ప్రాంతాలలో మళ్ళీ పంటలు నష్టమైనామం వచ్చే సూచనలు కనుపిస్తున్నాయి.

నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో బడి పిల్లలకు పాలపొడి సరఫరా

:(ఆ):

19 లక్షల పౌనులు ఉచితంగా ఇవ్వటానికి అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి నిర్ణయం

సికిందరాబాదు, మే 9

అంతర్జాతీయ శిశు సంక్షేమనిధి వారు భారత దేశంలో సందొమ్మిది లక్షల పౌన్ల పాల పొడిని ఉచితంగా సరఫరా చేయడానికి అంగీకరించారు. ఆపొడి నెల్లూరులో. రాయల సీమ జిల్లాల్లో ప్రాథమిక పాఠశాల బాలలకు ద్రవ్య రూపంలో పాలను పంచిపెటతారు.

ఈ సంవత్సరంలో అరమం ఒకటిన్నర లక్షల పిల్లలకు యీ పాలపొడి పాలు సద్వినియోగ మయ్యేటట్టు రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఏర్పాట్లు గావించింది

ప్రాథమిక పాఠశాల బాలలకు మధ్యాహ్నపు భోజన ఏర్పాట్లు చేయబడ్డాయి. అంతేగాక తెలంగాణా ప్రాంతంలోను. సర్కారు జిల్లాలలో అరవై పంచాయతి సమితి బ్లాకులలో గూడ పై విధానం ప్రవేశపెట్టబడుతుంది.

మొత్తంమీద యిరవై అయిదు లక్షల పౌన్ల పాలపొడి. యిరవై అయిదు లక్షల పౌన్ల జొన్న భోజనానికి పనికి వచ్చే జొన్నలు పన్నెండున్నర లక్షల పౌన్ల మంచినూనె కూడా సరఫరా చేయాలని నిర్ణయించారు.

ఈ పథకాన్ని శ్రీ కాకుళం, విశాఖపట్నం తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి కృష్ణా గుంటూరు జిల్లాలు తెలంగాణా ప్రాంతం అంతటాగల సమితి బ్లాకులుగల విద్యా సంస్థల్లో ప్రవేశ పెడతారు.

రెండు లక్షల బాలలకు స్కూలు పని చేసే రెండువందల రోజుల్లోనూ, ఒక ఔన్సు పాలపొడి పాలు, ఔన్సు అన్నం ఒక ఔన్సు, అరఔన్సు మంచినూనె పిల్లి ఒక్కింటికి పంపకం చేయడం జరుగుతుంది.

పై విధంగా పంపకం చేయడం విషయంలో ప్రభుత్వం విద్యాశాఖ డైరెక్టరుకు తెలియ జేశారు. డైరెక్టరు మంచి స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్లకు, వారి వద్దనుండి స్కూళ్ళకు యీ సరఫరాలను చేయవలసిందిగాను, ప్రజలపూర్తి సహకారం తీసుకునే ఏర్పాట్లు గావించబడ్డాయి.

పై కార్యక్రమం ఆచరణలో పెట్టి చూచేందుకుగాను జిల్లా పరిషత్తు డిప్యూటీ కార్యదర్శిని ప్రభుత్వం నియమించింది.

పంపకం విషయంలో పాలపొడి, మధ్యాహ్న భోజనం మున్నగువని సక్రమంగా పిల్లలందరికీ అందేటట్టు చూడాలని, యీపథకాన్ని సద్వినియోగపర్చవలసిందని, ఎట్టిలోటులానివ్వకూడదని ప్రభుత్వం గట్టిగా ఆదేశాలను యిచ్చింది

ఈ విషయంలో తగు శ్రద్ధ తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖాధికారి హోదాతో సమానమైన స్పెషల్ ఆఫీసర్లను ప్రభుత్వం నియమించింది. అందుకు కావలసిన తగు సిబ్బందిని కూడా వేయడానికి ప్రభుత్వం అంగీకరించింది.

ఆ ప్రకారంగా అంతర్జాతీయ శిశు సంక్షేమ నిధి వారు పంపేవస్తువులను మద్రాసు నుండి జిల్లా ప్రధాన కార్యాలయాలకు చేరవేసేందుకు ప్రయాణ ఖర్చుల క్రింద రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు మూడు లక్షల రూపాయలు ఖర్చవుతుంది.

ఈ పథకాన్ని అమలులో పెట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం యీ సంవత్సరానికి సుమారు ఆరు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఆ మొత్తంలో సుమారు నాలుగు లక్షల రూపాయలు తెలంగాణా ప్రాంత నిధులలోంచి, సుమారు రెండు లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు నిర్ణయించబడింది.

పైపథకం వర్తింపజేయడం వలన బాలలు యింకా విరివిగా విద్యాసంస్థల్లో చేరడానికి, దాని మూలంగా చదువు అబ్బడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఈ దిగువ జిల్లాలోని గ్రామాలలో యీ పథకం ప్రవేశపెట్టబడుతుంది.

శ్రీకాకుళం జిల్లా

గార, సరిబుజ్జిలి. అమదాలవలస, నరసన్నపేట కోటబొమ్మాళి, మందసా సోంపేట, పాలకొండ, కొత్తూరు. టెక్కలి.

విశాఖపట్నం జిల్లా

పాయకరావుపేట, అచ్యుతాపురం. రావికమతమ్మ, నర్సాపురం. పరవాడ భీమునిపట్నం, కె. కొత్తపాడు, శాలికోట, గజపతి నగరం, గంట్యాడ.

తూర్పు గోదావరి జిల్లా, కోటనందూర్, రెండపూడి, శంకవరం, గొల్లప్రోలు రంగంపేట, పిఠాపురం, రాజానగరం, ప్రత్తిపాడు, పిఠాపురం, కోరుకొండ.

పశ్చిమగోదావరిజిల్లా: గోపాలపురం నెల్లచెర్ల, ఆత్తిలి, నర్సాపురం, కొయ్యలగూడెం, దెందులూరు, చింతలపూడి, కామవరపుకోట, గనవవరం, పాలకొల్లు.

కృష్ణాజిల్లా: ముసుము, మందవల్లి [illegible]

నందిగామ, గన్నవరం, గొల్లపూడి. పెనుగంచిప్రోలు. జగ్గయ్యపేట.

గుంటూరుజిల్లా: కాకి కొండ, ఈపూరు. తాయిలూరు.సంతానగలూరు. రాజుపాలెం. వినుకొండ. పత్తెనపల్లి, ఒంగోలు మాచెర్ల. గురజాల.

మోజంజాహీమార్కెట్ బషీరుబాగ్‌లలో ట్రాఫిక్ సిగ్నల్సు

ఇంజనీరు శ్రీ జయశంకర్ రాక

హైదరాబాద్, మే 8

భారత శాసనోత్సవ పరిశ్రమల ఇంజనీరు శ్రీ వి. జయశంకర్ బెంగుళూరు నుంచి మొన్న యిక్కడకు వచ్చారు

వీరు మోజంజాహీ మార్కెటు బషీర్ బాగ్‌లోని ఆటోమెటిక్ ట్రాఫిక్ సిగ్నల్సును పరిశీలిస్తున్నారు. ఆయా రోడ్ల మీద రాకపోకల జనసమర్థత ఎంతగావున్నదీ, వాటిపిట్టి రాకపోకలకు మధ్య ఎంత వ్యవధి ఉండవలసినది మున్నగు విషయాలు శ్రీ శంకర్ గమనిస్తున్నారు.

బొంబాయి, ఢిల్లీ, మద్రాసు. కలకత్తా, మధుర పట్టణాలలో రాకపోకల సిగ్నల్సునుపెట్టి ప్రశంసలను అందుకున్నవారు శ్రీ జయశంకర్.

వీరు హైదరాబాదులో రెండు, మూడు రోజులుండి మోజంజాహీ మార్కెటు బషీర్ బాగ్ లోని సిగ్నల్సు పనులను పూర్తి చేస్తారు.

వికలాంగులకు స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, మే 8

గుడ్డి, చెవిటి విద్యార్థులు బాల్యంలోనే అంగవైకల్యం పొందిన విద్యార్థులు ఉన్నత విద్యలేదా సాంకేతిక లేదా వృత్తిశిక్షణకై స్కాలర్‌షిప్పులకోసం దరఖాస్తులు పెట్టుకోవలసిందని భారతప్రభుత్వం కోరింది. ఈ స్కాలర్‌షిప్పు ఒక సంవత్సరంవరకు ఉంటుంది. ఒక ప్రత్యేక విద్యాదశను పూర్తిచేయడానికి ఒక సంవత్సరం తరువాత మరొక సంవత్సరం ఈ స్కాలర్‌షిప్పును పొడిగించే అవకాశముకూడా ఉన్నది. గుడ్డి, చెవిటి విద్యార్థుల విషయంలో నిర్ణీత వయఃపరిమితి 16 నుంచి 30 సంవత్సరాలు. బాల్యంలోనే అంగవికలులైన విద్యార్థుల విషయంలో వయఃపరిమితి 12 నుంచి 30 సంవత్సరాలు.

దరఖాస్తు ఫారాలు ఉత్తరప్రదేశ్ పంజాబ్, గుజరాత్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర. ఢిల్లీ రాష్ట్రాలలో ఆయా రాష్ట్రప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖలకు, కేంద్రపాలిత ప్రాంతాలలో సహా మిగతా అన్ని రాష్ట్రాలలోను ఆయా రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖలకు వ్రాసి తెప్పించుకోవచ్చు.

ఈ దరఖాస్తులు 1962 జూన్ 30 తేదీలోగా ఆయా రాష్ట్రప్రభుత్వ విద్యాశాఖలకు లేదా సాంఘిక సంక్షేమ శాఖలకు అందాలి.

జోర్డాన్‌కు వచ్చే యాత్రికుల సంఖ్య పెరుగుదల

అమ్మాన్, మే 8

గత సంవత్సరం జోర్డాన్‌ను సందర్శించడానికి వచ్చిన యాత్రికుల సంఖ్య ఒక క్రొత్త స్థానాన్ని యేర్పరచింది. యాత్రికుల సంఖ్య గత సంవత్సరం 162,088 అయితే అంతకు ముందు సంవత్సరం యీ సంఖ్య 181,699 మాత్రమే వచ్చిన యాత్రికుల్లో చాలా వరకు అరబ్ దేశాల నుంచి వచ్చినవారు వీళ్ళ తరవాత అమెరికా సంయుక్త రాష్ట్రాల నుంచి, బ్రిటన్ పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు యిటలీ దేశాల నుంచి వచ్చిన యాత్రికులు కూడా ఉన్నారు.

వివాహం

గుంటూరు మే 8

గుంటూరు ప్రముఖ న్యాయవాదులలో ఒకరైన శ్రీ నేతి సోమయాజులు గారు ఇటీవల తన జ్యేష్ఠకుమారుడు శ్రీ కృష్ణానందానికి, కుమారి శ్రీ లక్ష్మికి (నాగార్జున సాగర్ కెనాల్స్ ఎక్సిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. జి. కె. మూర్తి గారి కుమార్తె) వివాహ మహోత్సవం జరిపినప్పుడు. నగరంలోని అధ్యక్షేట్లకు. ప్రముఖ పౌరులకు ఘనమైన సత్కారం [illegible]

ఆకాశవాణి

గురువారం 10-5-62

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసైకి)

ఉ: 6-30 మంగళ హారతి 6-35 భక్తిరంజని (విజయవాడ నుండి రిలే) 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడ నుండి రిలే) 7-30 విశ్వయవాడవలె 8-00 ఆంగ్ల మున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 సంగీత పరిచయ కార్యక్రమం 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 స్త్రీల కార్యక్రమము (ఉర్దూ) 1-30 రేడియో కళాశాల (విజయవాడ నుండి రిలే) 1-50 తెలుగులో వార్తలు 2-00 హైదరాబాదు బి వలె 2-10 ఉర్దూలో వార్తలు 2-20 హైదరాబాదు బి వలె 2-30 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూలో కదంబ కార్యక్రమము 7-00 తెలుగులో వార్తలు 7-15 మరాటీ శ్రోతలకు 7-30 ఆదర్శనగరం 7-40 విరామ సంగీతం 7-45 భాగం, భాసం, వల్లవి (మద్రాస్ నుండి రిలే) 8-30 రేడియో న్యూస్ రీల్ 8-40 విరామ సంగీతం 8-45 భ్యాయం హుస్సేన్: సారంగి 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 శ్యామశాస్త్రి జీవిత సంగ్రహం (ఢిల్లీ నుండి రిలే) 10-15 ఫయాజ్ ఖాన్: శాస్త్రీయ సంగీత్ 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

60.12 మీ (4990 కిలోసైకి)

ఉ: 6-30 హైదరాబాదు ఎ 7-45 ప్రసారసమాప్తి.

ప్ర

లావోసపోరు

నామ్‌ధాపతనంపై కంట్రోల్ కమిషన్ దర్యాప్తుచేయాలి

:(o):

అమెరికా విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 8

ఉత్తరలావోస్ ప్రాంతంలోని నామ్‌ధాపట్టణాన్ని కమ్యూనిస్టుదళాలు కైవసం చేసుకోవడం అంతర్జాతీయ యుద్ధ విరమణ సంధిని ఉల్లంఘించడమేనని అమెరికా నిన్న పేర్కొన్నది. లావోస్ కంట్రోల్ కమిషన్ ఈ పరిస్థితిపై దర్యాప్తు జరపాలని కూడా అమెరికా కోరింది.

పిక్నుటిదినం నామ్‌ధాపతన సందర్భంలో జరిగిన సైనికచర్యలో చైనా కమ్యూనిస్టుదళాలు పాల్గొన్నట్టు అది శాంతిరాజ్యధ్వనీకరణ ఏమీలేదని. అమెరికా అధికారులు పేర్కొన్నారు.

నెల్లూరులో డ్రైనేజి పథకం అమలుకు మంత్రి హామీ

హైదరాబాదు, మే 8

నెల్లూరులో చాలా కాలంనుండి అమలుజరుగుతున్న డ్రైనేజి పథకం అమలుకు గూర్చి నెల్లూరు ఎం. ఎల్. ఎ. శ్రీ జి. పి. కొండయ్య మునిసిపల్ పరిపాలనా శాఖామంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యను కలుసుకున్నారు.

ఈ పథకాని కిపుడి లక్షలు మూడవ పంచవర్షప్రణాళికలో కేటాయించ బడిందని, దీన్ని ఆచరణలో పెట్టడానికి చీఫ్ ఇంజనీరు, ఆరోగ్య శాఖల వారికి తెలియచేయ బడిందనీ, పని త్వరలోనే ప్రారంభించ బడుతుందని మంత్రి శ్రీ కొండయ్యతో చెప్పారు.

ఆ సమస్యను నెల్లూరు మునిసి పారిటీ మూడవ పథకాళికలో నుండి తేటాయించ బడుతుంది.

వెనుక 1959 మే నెలలో యీ కార్యక్రమాలకై డెబ్బయిఅరువలక్షల రూపాయలు మంజూరు చేయబడిందనీ, దాని వర్షాలలోంచి కొన్ని వర్గాలవారి వ్యతిరేక నిరాధార వలన వాటి కార్యక్రమం ఆగిపోయిందని, యిప్పుడున్న మూడవ పంచవర్షాళిక పథకం అమలుపరించి డ్రైనేజి స్కీముకు వలలై అయిదు లక్షల రూపాయలతో పూర్తి చేయబడుతుందని తెలియజేయ బడింది.

నెల్లూరులో యీ పథకం వెంటనే అమలు జరిపించ వలసిందని శ్రీ కొండయ్య మంత్రికి తెలియజేసినంత, పై చర్య తీసుకోబడుతోంది.

ఈ నెలాఖరు వారంలో యీ సందర్భంలోనే మంత్రి నెల్లూరు వెడతారు.

నగరంలో కుష్ఠురోగులకు ప్రత్యేక కేంద్రం

హైదరాబాద్, మే 8

మేలాల్‌లో వున్న మునిసిపల్ కుష్ఠురోగ ఆస్పత్రిని కుష్ఠురోగ భిక్షకులకు పునరావాస కేంద్రంగా మార్చారు.

ఈ కేంద్రంలో రెండు వందల యాచకు పడకలున్నాయి. కేంద్ర పర్యవేక్షణకై ఒక నిర్వాహక కమిటీ వేయబడింది.

మొదట్లో కుష్ఠు రోగులకు 1941 సంవత్సరంలో యాచకు పడకలలో యిది ప్రారంభించ బడింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సగం ఖర్చును భరిస్తూవుంది.

పట్టణంలో ముష్టి ఎత్తుకుంటున్న కుష్ఠురోగుల నందరినీ కార్పొరేషను ఆరోగ్య శాఖ వారి ద్వారా తెలియజేయవలసిందనీ అట్టి వారందరికీ కేంద్రంలో పుంచడానికి ఏర్పాట్లు జరిగాయని, యీ విషయంలో ప్రజలు సహకరించ వలసిందని మునిసిపల్ ఉద్యోగస్థులు తెలుపుతున్నారు.

ఉపాధ్యాయ అభ్యర్థిగా మాజీ ఎం.ఎల్.సి. నియామకం

శ్రీ వామనరావు వాఖ్య

హైదరాబాదు మే 8

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘప్రధాన కార్యదర్శి శ్రీ వామన్‌రావు అంజుల్లు ఈ దిగువ పత్రికా ప్రకటన గావించుచున్నారు.

"రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర కౌన్సిల్ మేరకు తేదీవాడు హైదరాబాదులో సమావేశమై నప్పుడు తెలంగాణా శూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గమునుండి రాబోవు ఉప ఎన్నికలలో పోటీ చేయడానికి మాజీ యం.యల్.ఎ శ్రీ పి. నర్సింగరావును ఉపాధ్యాయ సంఘ అభ్యర్థిగా ఏకగ్రీవముగా నిర్ణయించినది. ఈ నిర్ణయమును కొన్ని పరిషత్తు (జిల్లా) శాఖలు వ్యతిరేకించిన పని ఒక పరిషత్ శాఖ కట్టుబడి తామంద జాలనట్టు ప్రకటించినదనీ, స్థానిక పత్రికలలో వెలువడిన ప్రకటనలు కాకాళ్ళర్యము కలుగ జేసినవి. ఈ ప్రకటనలో అంశములు సత్య దూరములే కాక దురుద్దేశ పూరితములైనవి పోటీ చేయడానికై సిద్ధపడిన అభ్యర్థి అందరి దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించిన మీదటనే, సుదీర్ఘముగా ఆలోచించిన పిదపనే శ్రీ పి. నర్సింగరావు పేరును కార్యవర్గము రాష్ట్ర కౌన్సిల్‌కు సిఫారసు చేసినది. కౌన్సిల్ కార్యవర్గపు సిఫారసును ఏకగ్రీవముగ ఆమోదించినది. శ్రీ పి. నర్సింగరావుగారు రాష్ట్రకౌన్సిల్ నిర్ణయానంతరము, ఎన్నికైన పిదప శాసన మండలి లోపలను, వెలుపలను ఉపాధ్యాయ సంఘం దేశానికు కట్టుబడి వ్యవహరించు నట్లు కౌన్సిల్ సభలో మాట్లాడుతూ ప్రకటించిరి. సంఘము పెట్టిన షరతులన్నింటిని కూడా ఆయన ఆమోదిస్తూ, రాష్ట్రకౌన్సిల్ సమక్షములోనే పంతకము చేసారు. కావున శ్రీ పి. నర్సింగరావు గారి అభ్యర్థిత్వ విషయములో రాష్ట్రకౌన్సిల్ ఏకగ్రీవ నిర్ణయాన్ని సంఘ శాఖలన్ని. ప్రాథమిక సభ్యులందరు సంపూర్ణముగా అమలు పర్చుగలరని నేను ప్రకటించదలచాను. సంఘ నిర్ణయానికి వ్యతిరేకులుగా అమలు పర్చుగలరని నేను ప్రకటించదలచాను. సంఘ నిర్ణయానికి వ్యతిరేకులుగా అమలు పర్చుగలరని నేను ప్రకటించదలచాను. ఈవిషయములో సంఘనిర్ణయముతో ఎట్టి సంబంధము లేని విద్యామంత్రిగారి పేరును ఈడ్చుట దురదృష్టకరము. సంఘానికి సంబంధించిన వారి ఇట్టి చర్యలు గర్హనీయములేకాక వాటి వలనకలే ఫలితాలకు కూడా అట్టివారు సంపిద్ధులై యుండవలసి వస్తుంది".

మద్రాస్‌లో సర్కస్ రామ్ ప్రదర్శనం సమాప్తి

మద్రాసు, మే 8

మద్రాసులో సర్కస్‌రాము మొన్నటితో నిన్నటితో సమాప్తమైంది. మొత్తం 4 86 480 మంది ప్రజలు వచ్చి ఈ విచిత్ర చలన చిత్రాన్ని చూచారు. వీరిలో 4,75,000 వ వ్యక్తికి ప్రముఖ అమెరికన్ సాహిత్య గ్రంథాలు 17 గల పుస్తక భాండాగారం బహూకరించ బడింది.

ఈ బహుమానం పొందిన వారు ఎగ్మూర్ జెనెటిక్ సొసైటీ వ్యవస్థాపకులగు శ్రీ ఆర్. సౌందరరాజన్. 59 సంవత్సరాల వయస్సుగల ఈయన అధ్యక్షుడైన 200 దాకా పాఠశాలను ఈ నాటక సమాజం వారు నేరారు

శ్రీ సౌందరరాజన్ తనకిచ్చిన బహుమానాన్ని అందుకుంటూ ఇది "అమూల్యమైన" బహుమానమన్నారు నాటక రంగంతో సంబంధం గల తనకు ఈ గ్రంథాల బహూకరణ మరింత ననుచింతంగాఉన్నదన్నారు ఈ పుస్తకాలలో ఎడ్గార్ ఎలెన్‌పో. నెథానయల్ హాథార్న్. హెర్మన్. మెల్విల్. జాన్ క్రిస్టోఫర్. జాన్ స్టయిన్‌బెక్. మా పి. మాక్స్‌వాండ్ హెచ్రేమ్సు. రాబర్ట్ ఫ్రాస్ట్. శారంటన్ వైల్డర్ ప్రభృతుల రచనలున్నాయి.

మద్రాసులో సర్కస్‌రామ్ వర్షాన్ని పర్యాటునినిన అమెరికా సమాచార కార్యాలయం తరపున దాని డైరెక్టర్ రెండో పేజీన్ ఆయన సతీమణి శ్రీ సౌందరరాజన్ దంపతులకు హోటుగేటువద్ద స్వాగతం చెప్పి ఈ బహుమతి అందచేశారు.

సమగ్ర కౌల్దారీ బిల్లు

అసెంబ్లీవచ్చే సమావేశంలో ప్రవేశపెట్టాలని మంత్రివర్గ నిర్ణయం

హైదరాబాదు మే 8

రాష్ట్ర మంత్రులకు వర్తించే సమగ్రమైన కౌలుదారీబిల్లుమరాబో పుఅసెంబ్లీ సమావేశంలో తిరిగి ప్రవేశపెట్టాలని నిన్నటి దినం జరిగిన రాష్ట్ర మంత్రుల సమావేశంలో నిర్ణయించారు

వచ్చే సమావేశంలో బడెటు సమగ్రపూర్తిగా వినియోగింబడుతుంది. గనుక. యీబిల్లు విషయంపై చర్చ జరుగవ పోవచ్చు.

వెనుకటి అసెంబ్లీ సమావేశం విరమించుకునే సందర్భంలో యీ బిల్లు ప్రస్తావన తేబడింది. అందులో దానిని తిరిగి ప్రవేశపెట్టబడు తోందని కూడా వెలిబుచ్చారు.

గుల్షాతీ సంఘం వద్దకు మధ్యప్రదేశ్ ప్రతినిధివర్గ రాయబారం

న్యూఢిల్లీ, మే 8

అంచంపల్లి డామ్ నిర్మాణ ఫలితంగా కొన్ని ప్రాంతాలు నీటిమూపుకు గురి అయ్యే విషయాన్ని చర్చించడం కోసం మధ్యప్రదేశ్ ప్రభుత్వం గుల్షాతీ కమిషన్ వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపింది. కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ హఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక సభలో ఈ సమాచారాన్ని శ్రీ వి. సి. శుక్లాకు తెలిపారు ఈ డామ్ నిర్మాణం ఇంకా ప్రాథమిక దశలలోనే ఉన్నదని ఇంతవరకు ఈ ప్రాజెక్టును గురించి కూడా నిర్ధారాలేదని ఆయన వివరించారు.

నేతాజీ అంతర్ధానంపై ఇంకా దర్యాప్తు అనవసరం

:(o):

లోకసభలో ప్రధాని నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

ఇంతవరకు లభించిన సమాచారం దృష్ట్యా నేతాజి సుభాస్ చంద్రబోస్ అంతర్ధానంపై ఇంకా దర్యాప్తు జరపటం సంబంధంగా కన్పించటంలేదని ప్రధాని నెహ్రూ నిన్న లోకసభలో ప్రకటించారు.

శ్రీ పి. పి. బరూవా ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధాన మిస్తూ, నేతాజీ అంతర్ధానం విషయంపై దర్యాప్తు జరిపిన కమిటీ లభించిన సాక్ష్యాధారాలన్నిటిని పరిశీలించిన మీదట విమాన ప్రమాదంలో ఆయన మరణించినట్టు నివేదిక సమర్పించిందనీ ఆనివేదికను కమిటీలోని అధిక సంఖ్యాతులు ఆమోదించారనీ ఆనిర్ణయాలలో ప్రధానమైన వాటినే వీరు సంశయించలేదనీ ఆయనవివరించారు.

విద్యుచ్ఛక్తి కొరత అధిగమించటానికి స్వల్ప, దీర్ఘకాలిక పథకాలు

రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూపొందించాలని శ్రీ టి. నాగిరెడ్డి సూచన

హైదరాబాద్, మే 8

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధిని, వ్యవసాయాభివృద్ధిని కుంటుపడేట్టు చేస్తున్న విద్యుచ్ఛక్తి కొరతను అధిగమించే నిమిత్తం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే స్వల్పకాలిక పథకాలను, దీర్ఘ కాలిక పథకాలను రూపొందించాలని అసెంబ్లీలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి నాగిరెడ్డినేడు ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో సూచించారు.

ఈ పథకాలను క్రమంగా నిర్వహించి ఫలితాలు ఇచ్చేటట్టు చూచే నిమిత్తం, ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయాలనీ, ఈ సంఘం కొందరు సాంకేతిక నిపుణుల సహాయంతో విద్యుచ్ఛక్తి కొరత నివారణకు కృషి చేయాలనీ శ్రీ టి. నాగిరెడ్డి సూచించారు.

బహిరంగ ప్రకటనలు చేయడం వల్లను, ఢిల్లీకి యాత్రలు చేసి రావడం వల్లను, విద్యుచ్ఛక్తి సమస్య పరిష్కారం కాదనీ, ఇందు కోసం నిర్మాణాత్మకంగా కృషి చేయడం అవసరమనీ ఆయన అన్నారు. శ్రీ నాగిరెడ్డి, విద్యుచ్ఛక్తి సమస్య పరిష్కార నిమిత్తం అమలు చేయదగు స్వల్పకాలిక పథకాలను గురించి వివరించి, కొద్ది కాలంలో చిన్న విద్యుదుత్పాదక కేంద్రాలను నెలకొల్పడానికి అమెరికానుంచి డీసెల్ ఇంజన్లను వెంటనే దిగుమతి చేసుకోవాలని సూచించారు ఆంధ్రలో కొత్త విద్యుత్కేంద్రాలను స్థాపించేలోపుగా. నెల్లిపల్లి వద్ద ఉత్పత్తిఅయ్యే విద్యుచ్ఛక్తిని కొంతవినియోగించుకునే విషయంలో మదరాసు ప్రభుత్వంతో సంప్రతింపులు జరపాలని అన్నారు

ఇక. దీర్ఘకాలిక పథకాలలగురించి చెప్పవలసివస్తే. కేవలం ఒక్క శ్రీశైలం. సీలేరు జలవిద్యుత్ ప్రాజెక్టులపై మాత్రమే ఆధారపడి ఉండలేమని. ఈ ప్రాజెక్టుల ద్వారా విద్యుచ్ఛక్తి పరపరా అయ్యేలోపుగా, రాష్ట్రంలోని బొగ్గును పూర్తిగా వినియోగించుకుని మరికొన్ని థెర్మల్ విద్యుత్కేంద్రాలను కొత్తగా స్థాపించడానికి పథకాలు, రూపొందించడం అవసరమని. శ్రీ నాగిరెడ్డి అన్నారు.

బొగ్గు గనులులేని రాష్ట్రాలలోనే థెర్మల్ కేంద్రాలను విరివిగా స్థాపిస్తున్నప్పుడు, కొల్లిగా బొగ్గు దొరికే ఆంధ్రలో థర్మల్ కేంద్రాలను విరివిగా ఎందుచేత స్థాపించ కూడదని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించారు. ఇందు నిమిత్తమై పథకాలను సవివరమైన పథకాలను వెనువెంటనే తయారు చేయాలనీ. అవసరమైన సహాయం దేనివిషయంలో కేంద్రంపై ఒత్తిడి తీసుకు రావాలనీ ఆయన అన్నారు. తృతీయ ప్రణాళికలోని అనవసరమైన అప్రధానమైన పథకాలన్నిటికి స్వస్తి చెప్పి ఆ నిధులను రాష్ట్రంలో క్రమబద్ధమైన భూగర్భ పరిశోధన జరపటానికై వెచ్చించాలని కమ్యూనిస్టు నాయకుడు సూచించారు. రాష్ట్రంలోని విద్యుచ్ఛక్తి సమస్యను పరిష్కరించాలనే శ్రద్ధా సక్తులే కనుక సంజీవరెడ్డి ప్రభుత్వానికి నిజంగా ఉంటే ప్రాజెక్టులకు కావలసిన పరికరాలను పరభాషాదేశగల విదేశాలతో ప్రభుత్వం వెంటనే సంప్రతింపులు ప్రారంభించాలని ఆయన అన్నారు. మదరాసు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఈ విధంగానే విదేశాల నుంచి సహాయం పొందగలిగినవని ఆయన అన్నారు.

విద్యుచ్ఛక్తి కొరత రాష్ట్రానికి విషమ సమస్యగా పరిణమించిందని శ్రీ నాగిరెడ్డి అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు. "ప్రభుత్వం విద్యుచ్ఛక్తి వినియోగాన్ని తగ్గించటానికి పథకాలు అమలు చేస్తున్నది. విద్యుచ్ఛక్తి 20 శాతమే తగ్గించడమే జరిగినప్పటికి, ఆ చర్యలలో 60శాతం తగ్గించినట్లు యిచ్చి. రాయలసీమ ప్రాంతంలోని నిర్మాణాల కార్యాలయాలన్నీ మూత వేయబడ్డాయి. పని ఆగిపోయింది. పాంకెతిక మంజూరు పొందిన పథకాలన్ని అమలులోకి రాకుండా పడి ఉన్నాయి. విద్యుచ్ఛక్తి కోత కోస్తూ ప్రాంతాలపై కూడా విధించబడ గలదని రాష్ట్రఇరిగేషన్ విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి హెచ్చరించారు కూడా. శ్రీశైలం. సీలేరు ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి ప్రకటన కేంద్ర ఇరిగేషన్ మంత్రి లోక్ సభలో ఇటీవల చేసిన ప్రకటన పరస్పర విరుద్ధంగా ఉన్నది.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి ఇంత అగమ్య గోచరంగా ఉన్నప్పుడు ఈ సమస్యను పరిష్కరించడానికి అచరణాత్మకంగా ప్రభుత్వం ఏచర్యలు గైకొనబడుతున్నదో ప్రజలు తెలుసుకోడం అవసరం.

నిజాంసాగరు ఫ్యాక్టరీ రజతోత్సవ సన్నాహాలు

హైదరాబాదు, మే 8

ఆంధ్ర వర్తిదేశ్ పరిశ్రమల రంగంలో పెద్దదయిన జోధన్‌లో నిర్మితమైననిజాం సుగర్ ఫ్యాక్టరీ త్వరలోనే రజతోత్సవం జరుపుకోనుచున్నది.

ఫ్యాక్టరీ ప్రధాన కార్యాలయం హైద్రాబాదులో వున్నందుకు ఆవుత్సవం యిక్కడనే జరుగుతుంది. జోధన్ యిక్కడికి ఒక వందమైళ్ళ దూరంలో వుంది.

పశ్చిమ గోదావరి జిల్లాలోని పాలకొలులో వున్న పంచదార ఫ్యాక్టరీ సహకార పద్ధతిపై నడుస్తోంది. వారు యీ నెలలో అయిదు వందలమంది పని వారలకు ప్రవేశపెట్టినని ప్రారంభిస్తారని తెలుస్తోంది.

నిజామాబాదు జిల్లాలో జనకంపేట గ్రామంలో సహకార వర్తతి మీద మరో పంచదార ఫ్యాక్టరీ నిర్మించబడుతుంది. పో కొత్త ఫ్యాక్టరీ నిర్మాణానికి కావలసి అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇచ్చినట్టు కూడా తెలుస్తోంది.

టాల్‌స్టాయ్ వీలునామా

మాస్కో, మే 8

మహారచయిత టాల్‌స్టాయ్ మ్యూజియంలో ఉన్న టాల్‌స్టాయ్ లిఖిత వత్రీసించయంలో కొత్తగా మరి కొన్నిలిఖిత వత్రాలు చేర్చబడ్డాయి. ఇలా చేర్చబడిన వాటిలో "భూమీకాశ" అనే కమ ప్రాతి ప్రతి, "పునరుద్ధానం" అన్నవనల ప్రూఫులు. ఆయన ప్రాథమిక ఎనిమిది లేఖల చిత్తుప్రతులు 1910 జూలై 17వ తేదీనా, 22వ తేదీన సంతకం చేసిన రెండు వీలు నామాలు ఉన్నాయి.

ఈ పత్రాల్లో వీలు నామాలు రెండు చాలా ముఖ్యమైనవి. మ్యూజియంలో చాలా కాలంగా యీ వీలు నామాల నకళ్ళు వుంటూ వచ్చాయి. వీలు నామాల అసలు ప్రతులు. వీలునామాల్లో సాక్షుల్లో ఒకరుగా సంతకాలు చేసిన పియానో వాద్యకారుడు ఎ. బి. గోల్డెన్‌వైజర్ దగ్గర ఉంటుండెవి. గోల్డెన్‌వైజర్ చనిపోయిన తర్వాత అతని భార్య యీ పత్రాలను సంగీత కళ మ్యూజియంకు యిచ్చివేసింది. ఇప్పుడవి టాల్‌స్టాయ్ మ్యూజియంకు అందజేయబడ్డాయి.

మొట్టమొదటి వీలునామాలో జూలై 17వ తేదీన సంతకాలు జరిగాయి. కాని సాక్షులుగా సంతకాలు చేయవలసినవారు జారి విధులనన్నింటినీ సరిగా పూర్తిచేయకపోవడంవల్ల ఐదు రోజులతర్వాత మళ్లీ ఒక వీలు నామా తయారు చేయబడి సంతకాలం చేయబడ్డది.

ఈ రెండవ వీలునామా ప్రకారం టాల్‌స్టాయ్ తన రచనలపైన మస్తిష్కాధికారాలను పత్రికలకు వాగ్దానంచేసారు.

కాంబోలో రాష్ట్రగవర్నర్ పద్ద పని చేస్తూఉండిన టాల్‌స్టాయ్ కుమారుడు ఆంధ్రి తన తండ్రి వీలు నామాగురించి ఆక్షేపణను తెలియజేసిన తర్వాత కాంబోవ్ రాష్ట్రగవర్నర్ యీలా వ్రాసారు:

"ఈ వీలునామా మూలంగా టాల్‌స్టాయ్ భార్య, అతని కుటుంబంయొక్క యితర పత్రులు అనేక లక్షల విలువచేసే ఆస్తికి దూర మవుతున్నారు. కాని యిందులోని ముఖ్యమైన విషయం యేమిటంటే టాల్‌స్టాయ్ రచనలు మొత్తం ప్రజలందరికీ చెందుతున్నాయి.

ఎన్. హాడ్జిస్కి

రూప అపూర్వ లిఖితగ్రంథాలు, 16 వ 17 వ శతాబ్దాలలో విదేశాలలో ముద్రించ బడిన మొట్టమొదటి బల్గేరియన్ ముద్రిత గ్రంథాలు బల్గేరియన్ ప్రజలూ, తదితర బాల్కన్ ప్రజల జీవితం, చరిత్ర, ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం మొదలైనవాటికి సంబంధించిన పురాతన గ్రంథాలు, డాక్యుమెంట్లూ యీ గ్రంథాలయంలో వున్నాయి. మొత్తం 1536 లిఖితగ్రంథాలు న్నాయి. 12 వ శతాబ్దంనుండి నేటివరకూ బల్గేరియన్ భాష పొందిన పరిణామాలను ప్రతిబింబిస్తూ, భాషా పరిశోధనకు తరగులేని మూలాధారంగావున్నా యీ గ్రంథాలు ప్రాచీన ముద్రితగ్రంథాలు 9024 వున్నాయి.

ఒక ప్రత్యేక శాసనాన్నమసరించి 1697నుండి నేటివరకూ యీగ్రంథాలయానికి దేశంలో ప్రచురించబడిన రచనలన్నీ రెండు ప్రతులు వస్తాయి. ఒక ప్రతిపాఠకులకోసం. ఇంకొక ప్రతి భాండాగారంలో ఉంచడానికి వెళ్తాయి. దేశంలోని గ్రంథాలను సేకరించి భద్రంగా చాచడం. విదేశ గ్రంథాలను సేకరించడం యీ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. అది 50 దేశాలలోని 350 జాతీయ గ్రంథాలయాలతోనూ, తదితర గ్రంథాలయాలతోనూ, విద్యా సంస్థలతోనూ గ్రంథాలను యిచ్చిపుచ్చుకోవడం చేస్తూంది. సుమారు 80000వి దేశీ వైజ్ఞానిక పత్రికలూ, 80 000 గ్రంథాలూ దానికి వస్తున్నాయి.

ఇప్పటికి చాలా సంవత్సరాలనుండి అది బాల్కన్ దేశాలలో వెలువడే వివిధ గ్రంథాలను సేకరిస్తుంది.

అది దేశీయ, విదేశ గ్రంథాలయాల నుండి గ్రంథాలను ఎరువు తెస్తుంది మైక్రో ఫిల్ములను ఫోటో-కాపీలనూ యిచ్చి పుచ్చుకుంటుంది. కళా, వైజ్ఞానిక రంగాలలో మానవ మేధస్సు సృష్టించిన అమూల్యమైన గ్రంథాలను యీ విధంగా యిచ్చి పుచ్చుకోవడం, ఎరువు తెచ్చుకోవడం చేసి దేశంలోని పాఠకులకు అంద జేస్తుంది గ్రంథాలయం.

ఈ గ్రంథాలయం ఉదయం నుంచి, రాత్రి వరకూ తెరచి వుంటుంది. ప్రతి రోజూ వివిధ విద్యాలయాలకూ, పరిశోధనా సంస్థలకూ, కర్మాగారాలకూ, తదితర సంస్థలకూ చెందిన శాస్త్రజ్ఞులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిపుణులు వందలకొద్ది వచ్చి గంటల తరబడి పుస్తకాలు చదువుకుంటారు. చరిత్ర, భూగోళ శాస్త్రం, సంగీతం నాట్యకళ, సాహిత్యం భాషా శాస్త్రం ఒకటేమిటి వళకల విషయాలకు సంబంధించిన గ్రంథాలు యిక్కడ లభ్యమవుతాయి. ప్రత్యేక విషయాలకు సంబంధించిన పథన మంది రాలు వేరే పదివున్నాయి. రిఫరెన్స్ గదులు వేరే వున్నాయి; సమాచార శాఖ కూడా వుంది. సిటన్నిటిలోనూ, ఉన్నత విద్యనభ్యసించిన లైబ్రేరియన్లు పనిచేస్తున్నారు. వీరు వివిధ విషయాల గూర్చి బాగా తెలిసినవారు. విదేశ భాషలు నేర్చినవారు.

ఇక్కడ గ్రంథాలు ఎక్కువగా వున్నందువల్లనూ, చదువుకునేందుకు మంచి సౌకర్యాలున్నందువల్లనూ పాఠకుల సంఖ్య పెరుగుతూంది. ఉదాహరణకు 1960లో పాఠకుల సంఖ్య 1939 లో కంటే పదిరెట్లు ఎక్కువ; పాఠకులు ఇళ్ళకు పట్టు కెళ్ళిన పుస్తకాల సంఖ్య 20 రెట్లు పెరిగింది. అంటే 1939 లో 25,868 పుస్తకాలయితే 1960 లో 585.096.

ఈ గ్రంథాలయం పాఠకులకు పుస్తకాల గూర్చి సమాచారం కూడా యిస్తుంది. త్వరగా గ్రంథాలను సేకరించి పాఠకివ్వడానికి మార్గాలను కనుగొంటుంది. ఈ గ్రంథాలయానికి దేశంలోని యితర గంథాలయాలకూ వచ్చే గ్రంథాల జాబితాలనూ పాటికి వచ్చే విదేశీ పత్రికల జాబితాలనూ ప్రచురిస్తూ వుంటుంది. ఈ జాతీయ గ్రంథాలయమూ, దేశంలోని 18 శాస్త్ర విజ్ఞాన గ్రంథాలయాలూ కొత్త వైజ్ఞానిక గ్రంథాల గురించి ఒక బులిటిన్ ప్రచురిస్తాయి. వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థలన్నిటికి ఉచితంగా పంపబడుతుంది బులిటిన్.

ఈనాడు యీజాతీయగ్రంథాలయం. దేశీయవిదేశ పుస్తకాలభాండాగారంగానే కాకుండా గ్రంథాలయం విజ్ఞానం. బిబ్లియోగ్రఫి. బిబ్లియాలజీ శాఖలలో కేంద్ర పరిశోధనా సంస్థగాకూడావుంది.

ధూళిపాళ సీతారామ శాస్త్రికి గుంటూరులో సన్మానం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు. మే 8

భీష్మలో దురోద్యోధనుని పాత్ర వహించిన గుంటూరు నివాసి శ్రీ ధూళిపాళ సీతారామశాస్త్రిని గౌరవించటానికై ఒక సన్మాన సంఘాన్ని ఏర్పాటు చేయటం జరిగింది. అడిషనల్ డిస్ట్రిక్ట్ మ్యునిసిఫ్ శ్రీజి. గోపాలంగారు అధ్యక్షులుగా, శ్రీ కొల్లి బసివిరెడ్డి ఉపాధ్యక్షులుగా, శ్రీ బంధా రామమోహనరావు కార్యదర్శిగా, శ్రీ ఎస్. వి. ధన్ (రిటైర్డ్ టోరియల్ కాలేజి ప్రిన్సిపాల్) సంయుక్త కార్యదర్శిగా ఈ సంఘానికి ఎన్నికయినారు.

ఈ నెలాఖరులోగా ఈ సన్మాన సంబరుగుతుంది. చురుకుగా ఏర్పాట్లు జరుగుచున్నవి. ప్రత్యేకాహ్వానితులలో శ్రీ బంధా కనక లింగేశ్వరరావుగారు ఒకరని తెలుస్తున్నది.

బల్గేరియన్ 10 లక్షల పుస్తకాల జాతీయ గ్రంథాలయం

బల్గేరియాలోని అతి పురాతన సాంస్కృతిక సంస్థలలో ఒకటైన "వాసిల్ కోలరాఫ్" జాతీయ గ్రంథాలయం సోఫియానగరం మధ్యలో ఉంది. అదొక అందమైన పెద్ద భవనంలో వుంది

ఈ గ్రంథాలయం 1878 లో స్థాపించబడింది. కాని దాని నూతన భవనం కొద్ది సంవత్సరాల క్రితమే నిర్మించబడింది. అది విశాలమైన ఒక ఉద్యానవనంలో 11,600 చ. మీటర్లది స్థలం గల భవనం అందులోనే ఒక ఏడంస్థుల మేడలో పుస్తక భాండాగారముంది.

భవనంలోపల కూడా నిర్మాణం అందమైన అలంకారాలతో కూడివుంది. విశాలమైన వథన మందిరాలు ప్రదర్శన మందిరాలు, మేడమెట్లు వరండాలు అన్నీ చలువరాతితో నిర్మించబడి ఆకర్షణీయంగా వున్నాయి ఎయిర్ కండిషనింగు ఏర్పాట్లు రెఫ్రిజిరేటింగ్ ఫోటో లేబొరెటరీ, పుస్తక పరిరక్షణకు రసాయనిక లేబొరెటరీ, ముద్రణాలయం, బైండింగ్ శాఖ, కార్డు వాటి మొదలైనకూడా ఆధునిక సాంకేతిక ప్రమాణాలనను గురించి నెలకొల్పబడ్డాయి.

ఈ గ్రంథాలయంలో పది లక్షలకు పైగా గ్రంథాలూ మేగజైన్లూ వున్నాయి. యివికాక అనేక లిఖిత గ్రంథాలు డాక్యుమెంట్లు. తదితరమైనవి చాలా వున్నాయి. టోబ్రిషోవ్ 15 వ శతాబ్దంలో వ్రాసిన మతగ్రంథమూ. చక్రవర్తి బోరిల్ 14 వ శతాబ్దంలో వ్రాసిన గ్రంథమూ మొదలైన, అపురూప అపూర్వ లిఖితగ్రంథాలూ, 16 వ 17 వ శతాబ్దాలలో విదేశాలలో ముద్రించ బడిన మొట్టమొదటి బల్గేరియన్ ముద్రిత గ్రంథాలు బల్గేరియన్ ప్రజలూ, తదితర బాల్కన్ ప్రజల జీవితం, చరిత్ర, ఆర్థిక వ్యవస్థ, వ్యాపారం మొదలైనవాటికి సంబంధించిన పురాతన గ్రంథాలు, డాక్యుమెంట్లూ యీ గ్రంథాలయంలో వున్నాయి. మొత్తం 1536 లిఖితగ్రంథాలున్నాయి. 12 వ శతాబ్దంనుండి నేటివరకూ బల్గేరియన్ భాష పొందిన పరిణామాలను ప్రతిబింబిస్తూ, భాషా పరిశోధనకు తరగులేని మూలాధారంగావున్నా యీ గ్రంథాలు ప్రాచీన ముద్రితగ్రంథాలు 9024 వున్నాయి.

ఒక ప్రత్యేక శాసనాన్నమసరించి 1697నుండి నేటివరకూ యీగ్రంథాలయానికి దేశంలో ప్రచురించబడిన రచనలన్నీ రెండు ప్రతులు వస్తాయి. ఒక ప్రతిపాఠకులకోసం. ఇంకొక ప్రతి భాండాగారంలో ఉంచడానికి వెళ్తాయి. దేశంలోని గ్రంథాలను సేకరించి భద్రంగా చాచడం. విదేశ గ్రంథాలను సేకరించడం యీ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. అది 50 దేశాలలోని 350 జాతీయ గ్రంథాలయాలతోనూ, తదితర గ్రంథాలయాలతోనూ, విద్యా సంస్థలతోనూ గ్రంథాలను యిచ్చిపుచ్చుకోవడం చేస్తూంది. సుమారు 80000వి దేశీ వైజ్ఞానిక పత్రికలూ, 80 000 గ్రంథాలూ దానికి వస్తున్నాయి.

ఇప్పటికి చాలా సంవత్సరాలనుండి అది బాల్కన్ దేశాలలో వెలువడే వివిధ గ్రంథాలను సేకరిస్తుంది.

అది దేశీయ, విదేశ గ్రంథాలయాల నుండి గ్రంథాలను ఎరువు తెస్తుంది మైక్రో ఫిల్ములను ఫోటో-కాపీలనూ యిచ్చి పుచ్చుకుంటుంది. కళా, వైజ్ఞానిక రంగాలలో మానవ మేధస్సు సృష్టించిన అమూల్యమైన గ్రంథాలను యీ విధంగా యిచ్చి పుచ్చుకోవడం, ఎరువు తెచ్చుకోవడం చేసి దేశంలోని పాఠకులకు అంద జేస్తుంది గ్రంథాలయం.

ఈ గ్రంథాలయం ఉదయం నుంచి, రాత్రి వరకూ తెరచి వుంటుంది. ప్రతి రోజూ వివిధ విద్యాలయాలకూ, పరిశోధనా సంస్థలకూ, కర్మాగారాలకూ, తదితర సంస్థలకూ చెందిన శాస్త్రజ్ఞులు, విద్యార్థులు, ఉద్యోగులు, నిపుణులు వందలకొద్ది వచ్చి గంటల తరబడి పుస్తకాలు చదువుకుంటారు. చరిత్ర, భూగోళ శాస్త్రం, సంగీతం నాట్యకళ, సాహిత్యం భాషా శాస్త్రం ఒకటేమిటి వళకల విషయాలకు సంబంధించ

చైనాతో పాక్ ఒప్పందంపై ఆక్రమిత కాశ్మీర్‌లో తీవ్ర సంచలనం

కరాచీ వైఖరిని ఖండిస్తూ సభలు సమావేశాలు

శ్రీనగర్, మే 8

చైనాతో, పాక్ ఆక్రమిత కాశ్మీర్ సరిహద్దుల గురించి సంప్రదింపులు జరపడానికి ఉద్దేశించిన చైనా పాకిస్తాన్ ఒడంబడికపట్ల ఆక్రమిత ప్రాంత ముస్లిము మతవర్గాలు. రాజకీయ పార్టీల వారు తీవ్ర వ్యతిరేకతను ప్రకటిస్తున్నట్టు ఇక్కడికి అందిన వార్తలనూ బట్టి తెలుస్తున్నది.

ఆక్రమిత కాశ్మీర్ ప్రస్తుత ప్రభుత్వాధి నేతను వ్యతిరేకించే ముస్లిం కాన్ఫరెన్స్ ఈ వ్యతిరేకతను ప్రకటించినట్టు తెలుస్తున్నది.

సైనికశాసనం అమలులో ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాలలో బహిరంగ సభలు ఏర్పాటుచేసిన చైనా పాకిస్తాన్ ఒప్పందాన్ని విమర్శించటంతో జరిగినట్టు తెలుస్తున్నది. తమ వ్యతిరేచనాలలో ముస్లిం ఉలేమాలు పాక్ ప్రభుత్వాన్ని తీవ్రంగా ఖండించినట్టు తెలుస్తున్నది.

[పి. టి. ఐ.]

రాష్ట్రసిపాయిలు నావికులు వెమానికుల బోర్డు

హైద్రాబాదు, మే 8

హైద్రాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిపాయిలు, నావికులు, వైమానికుల బోర్డు నాల్గవ అర్ధ సంవత్సర సమావేశం హైదరాబాదులో నిన్నటి రోజు సచివాలయంలో మే 3 వ తేదీన జరిగింది. కార్మిక శాఖామంత్రి శ్రీ బి.వి. గురుమూర్తి అధ్యక్షత వహించారు. బోర్డు సభ్యులను కార్యదర్శి మంత్రికి పరిచయం చేశారు.

సభ్యులకు మంత్రి స్వాగతమిస్తూ సాయుధ దళాలలోని ప్రతి సైనికుడు తన విద్యుక్త ధర్మంలో గాని దేశ సేవలోగాని ఎవరికీ తీసిపోరని అన్నారు. మాజీ సిపాయిలకును, సైనికులువానికులవైమానికులబోర్డుయుద్ధానంతరం సర్వీసుల పునర్నిర్మాణ నిధి కమిటీలు చేసిన సేవను మంత్రి ప్రశంశించారు; మాజీ సైనికులు యీ రాష్ట్రానికి చెందిన సాయుధ దళాలు ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని యీ బోర్డు సభ్యుల హృదయపూర్వకమైన సహకారంతో సాధించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

మాజీ సిపాయిల సంక్షేమానికి సంబంధించిన పెక్కు విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. 1. మాజీ సైనికుల పిల్లలకు విద్యా విషయక మినహాయింపులను పునరుద్ధరించాలని 2. మాజీ సైనికులకులైసెన్సు ఫీజు లేకుండానే తగిన వ్యక్తులకు మంజూరు చేయాలని 3; భూమిలేని మాజీ సైనికులను ప్రభుత్వ బంజరు భూముల వ్యక్తిగత కేటాయింపుల విషయంలో రాజకీయబాధితులతో సమానంగా చూడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఏకగ్రీవంగా ఈ తీర్మానాల సంగ్రహంచారు క్షయ, కుష్టు, మొదలైన రోగాలతో బాధపడే మాజీ సైనికులకు ఆర్థిక సహాయం చేసే విషయం గురించి పరిశీలించాలనియుద్ధానంతరం సర్వీసుల పునర్నిర్మాణనిధి కమిటిని అభ్యర్థిస్తూ మరొక తీర్మానాన్ని కూడా చేశారు.

శానిటరీ ఇనుస్పెక్టర్ల సర్టిఫికట్ పరీక్ష ఫలితాలు

1962 వ. సంవత్సరం ఏప్రిల్ నెలలో హైద్రాబాదులోని ఉస్మానియా వైద్య కళాశాల, గుంటూరులోని గుంటూరు వైద్య కళాశాల విశాఖ పట్నంలోని ఆంధ్ర వైద్య కళాశాలలో జరిగిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ల సర్టిఫికెట్ (అనుబంధం పార్టు 1) పరీక్షలలో యీ క్రింది రిజిస్టరు నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు

మొత్తం పరీక్షలో ఉత్తీర్ణులు

(ప్రాథమిక అప్లయిడ్ ఫిజియాలజీ మరియు ప్రాథమిక బ్యాక్టీరియాలజీ మరియు వేతపై టాలజీ)

రిజిస్టరు నెంబర్లు.- 49. 48. 53 55, 59, 61. 63. 68. 69 75. 81 84' 85 87. 89 90. 100. 101.

ఎలిమెంటరీ, అప్లయిడ్ ఫిజియాలజీలో మాత్రం ఉత్తీర్ణులైనవారి రిజిస్టరు నెంబర్లు-.

4. 8. 10. 12. 23 24. 25 35 44 95

ఎలిమెంటరీ బ్యాక్టీరియాలజీ, వేతపైటాలజీ మాత్రం ఉత్తీర్ణులు-

7. 13 14 18. 19. 27. 30 33. 36. 38 39. 40. 42. 45. 46 49. 50. 51 54 56. 57. 58 60 60. 62 65. 66. 70. నుంచి 74 77. నుంచి 80 82. 86 88 91. నుంచి 94 96. నుంచి 99

మద్రాసు మే 8

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజయానంద్ పట్నాయక్ ను ఇనార్బిట్ ఆస్పత్రి నుంచి మే 14 వ తేదీనాడు విడుదల చేస్తారని రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ నేడు విలేకరులకు చెప్పారు.

ధూళిపేట కాపుసారా బట్టీలపై తిరిగి పోలీసుల దాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మే 8

నగరంలో కాపు సారాకు పేరెన్నికగన్న ప్రదేశం ధూళిపేటలో రెండవ డివిజన్ పోలీసులు తిరిగి ఈ రోజు దాడి చేశారు

అసిస్టెంట్ కమిషనర్ శ్రీ జి రాఘవరెడ్డి పర్యవేక్షణ క్రింద సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పద్మారావు ఈ దాడిని నిర్వహించారు. ఎనిమిది కాపుసారా బట్టీలను స్వాధీన పరుచుకొని ఒక వ్యక్తి నిర్బంధించారు.

82 గొట్టాలలో నింపిన 126 లీటర్ల కాపుసారా, 35 ఖాళీ సిపాలను కూడా పోలీసులు స్వాధీన పరుచుకున్నారు ఈ దాడివలన కాపుసారా చేసే నేరస్తులు 8 500 రూపాయల వరకు నష్ట పడ్డారని అంటున్నారు.

రాష్ట్రమంతటికీ వర్తించే సమగ్ర కౌలుదారీ బిల్లు

శాసనసభ జూన్ సమావేశంలో ప్రతిపాదనకు నిర్ణయం

హైదరాబాదు మే 8

రాష్ట్ర మంత్రివర్గం నేటి ఉదయం ఇక్కడ సమావేశమైనప్పుడు సమగ్ర కౌల్దారీ బిల్లును పరిశీలించి దానిని రాష్ట్ర శాసనసభ జూన్ సమావేశంలో పునః ప్రతిపాదించాలని నిర్ణయించింది.

గత సమావేశంలో ప్రతిపాదించిన ఆ బిల్లు పై చర్చ జరగలేదు. అసెంబ్లీ సమావేశం రద్దుకావటంతో బిల్లు మురిగిపోయినది.

ఇతర విషయాలతోపాటు ఈ బిల్లు ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒకే విధమైన శాసనాన్ని ప్రవేశపెడుతుంది.

ఈ బిల్లును సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపాలని కొత్త సభ కోరినప్పటంలో ఇలా చేయగలదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

రానున్న బడ్జెటులో సమావేశంలో ఈ బిల్లు పరిశీలనకు వచ్చే అవకాశాలు లేవని ఆయన అన్నారు.

పి. టి. ఐ

లేని సంభందం ముడి పెట్టటం దురదృష్టకరం'

కాంగ్రెస్ కార్యకర్త హత్యాదృశ్యంపై సల్లగొండ కమ్యూనిస్ట్ కౌన్సిల్ ప్రకటన

హైదరాబాదు, మే 8

కాంగ్రెస్ కార్యకర్త హత్యాదృశ్యంలో కమ్యూనిస్టులకు సంబంధం ఉన్నదన్న ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి అభిప్రాయాన్ని నల్లగొండజిల్లాకమ్యూనిస్టు కౌన్సిల్ సవాల్ చేసింది.

న్యాయశాస్త్ర మర్యాదకట ప్రకారం విచారిస్తే వలసిన యిటువంటి కేసులు కాంగ్రెస్ పార్టీ దర్యాప్తు జరపడం ఆశ్చర్యకరమని కమ్యూనిస్టు కౌన్సిల్ ఒక ప్రకటనలో పేర్కొన్నది.

కమ్యూనిస్టు అభిమానులను సభ్యులను వారి కుటుంబాలను ఆందోళన పరిచేందుకు ఈ సంఘటనలకు రాజకీయ రంగు పులిమటం దురదృష్టకరమని పేర్కొంటూ ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే తగు చర్య గైకొనాలని ప్రభుత్వానికి కమ్యూనిస్టు కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.

ఫ్రాన్సులో శ్వేతజాతి రహస్య సైనిక సంస్థ కోశాధికారి అరెస్టు

పారిస్, మే 8

శ్వేతజాతి రహస్య సైనిక సంస్థకు ఫ్రాన్సులో ముఖ్య కోశాధికారి తీసి చెప్పబడే ఒక సైనికుడు నిన్న తూర్పు ఫ్రాన్సులో అరెస్టు గావింపబడినట్లు లాపీవర్గాల ద్వారా తెలుస్తున్నది.

ఆతనిని అరెస్టు చేసేందుకు పారిస్ నుండి గారిస్ నక పట్టణానికి శీఘ్రత అధికారులు వెళ్ళారు దర్యాప్తు యింకా కొనసాగుతున్నందున ఈ సైనికుని పేరు యిప్పటి వరకు రహస్యంగా ఉంచబడింది. రాయిటర్.

కాంగోలో సేనల ఉపసంహరణకు అనుమతి కోరలేదు

అమెరికా వార్తాసంస్థ ప్రచారంపై ఢిల్లీ ఖండన

న్యూఢిల్లీ, మే 8

లండన్‌లో భారత చైనా సరిహద్దు ప్రాంతంలో తాజా పరిణామాలదృష్ట్యా కాంగోలోని తమ సేనాలను ఉపసంహరించుకోటానికి ఇండియా ఐక్యరాజ్య సమితి అనుమతిని కోరినదని అమెరికాలో నిన్న ప్రచారం చేయబడిన ఒక వార్తా సంస్థవార్తను ఢిల్లీ అధికార వర్గం వారు నేడు ఖండించారు.

కాంగోలో సమితికోడ్పడనికి సేనలు పంపాలని చాలా ఆలోచించిన మీదటే విధాన సంబంధమైన విషయంగా దానిపైయనిర్ణం గైకొనడం జరగిందని ఇప్పుడప్పుడే అక్కడ దళాలను ఉపసంహరించే ప్రసక్తిలేదని వారన్నారు.

అవధులు దాటిన అజ్ఞానం

లండన్, మే 8

పసిఫిక్‌లో చాలా ఎత్తుపై నుంచి అమెరికా జరపదలచిన అణ్వస్త్ర ప్రయోగాలను బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ నేడు సమర్థించారు

ఆ ప్రయోగాలవల్ల భూమి ఆయస్కాంత శక్తిం దెబ్బతినవచ్చునని అంటూ శాస్త్రజ్ఞులు ఇతరులు ఆక్షేపణలు తెలిపిన దృష్ట్యా ఈ ప్రయోగం పట్ల ఆయన దృక్పథ మేమిటో తెలుసుకోగోరగా ఆయన కామన్స్ సభలో పై విధంగా చెప్పారు.

ఇటీవలి వరకు వాన్ అల్లెన్ పొర అనేది ఉన్నదనే విషయం ఎవరికీ తెలియదు. శాస్త్రీయంగా ఇప్పుడు అది కదలిపోయినంత మాత్రాన ప్రపంచానికి పెద్ద హానికలుగుతుందని నేను అనుకోమ అన్నాడు మాక్మిలన్.

రైలులో ఇద్దరు స్త్రీలపై ఆర్.ఎమ్.ఎస్ సిబ్బంది అత్యాచారం

లోక్‌సభలో మంత్రి జగజీవన్‌రామ్ వివరణ

న్యూఢిల్లీ, మే 8

గత ఏప్రిల్ 27 వ తేదిన వజానకోట ఎక్స్‌ప్రెస్‌లో మోర్నియా వద్ద ముగ్గురు రైల్వే పోర్టర్లు, ఇద్దరు రైల్వేమెయిల్ సార్టర్లు ఇద్దరుస్త్రీలపై అత్యాచారానికి పూనుకొన్న సంఘటనపై పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారని లోకసభలో రవాణా మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నేడు చెప్పారు.

శ్రీమతి విజయలక్ష్మి సింధియా అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి వారినందరినీ సస్పెండ్ చేయడం జరిగిందని, పోలీసులు వారిని అరెస్టుచేసి తర్వాత జామీన్‌పై వదిలేశారని చెప్పారు.

ఈ సంఘటన వివరాలను ఆయన ఇలా తెలిపారు. ఆర్. ఎమ్. ఎస్. వ్యాన్‌లో విద్యుచ్ఛక్తి వెయిలవటం మూలాన సార్టర్లు గ్రొవ్వు వత్తులు పెట్టుకొని పనిచేస్తూన్నారట. రైలు మోర్నియా స్టేషన్‌కు వచ్చినప్పుడు ఇద్దరు పురుషులు, ఇద్దరు స్త్రీలు పిల్లలతో వచ్చి మెయిల్ వ్యాన్ ప్రక్కనే ఉన్న మూడవ తరగతి పెట్టెలో ఎక్కబోయారట. మెయిల్ వ్యాన్‌కు ఆ పెట్టుకు మధ్యలో దారఉన్నది. ఆర్. ఎమ్. ఎస్. సిబ్బంది స్త్రీలను, పిల్లలను లోనికి రానిచ్చి అది స్త్రీల పెట్టె అని చెప్పి పురుషులను మాత్రం రానివ్వలేదట. పురుషులు వేరే పెట్టెలో ఎక్కారు. తర్వాత ఆస్త్రీలపట్ల వారు అసభ్యంగా ప్రవర్తించారట. రాత్రి సుమారు ఒంటిగంట సమయానికి ఆ స్త్రీలను ధోల్ పూల్ స్టేషన్‌లో దింపేశారట వారి వెంట వచ్చిన పురుషులకు ఈ విషయం తెలిసి వారు ఆగ్రా పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు వారిని అరెస్టుచేసి దర్యాప్తులు ప్రారంభించారు

పి. టి. ఐ.

రైలుక్రిందపడి యువకుని ఆత్మహత్య

జహీరాబాద్, మే 8

బీదర్ జిల్లా మార్కిండ గ్రామానికి చెందిన ఉడప్ప అను 18 సంవత్సరాల యువకుడు రైలుక్రిందపడి ఆత్మహత్య చేసుకొన్నట్లు తెలుస్తున్నది. గత శనివారంనాడు ఈ యువకుడు కదలుతున్న ఒక రైలుక్రింద పడినాడనీ, ఏవో గృహ సంబంధమైన యిబ్బందుల వలన ఆత్మహత్యకు పాలవిడినాడని వినికిడిగా ఉన్నది.

(పి. ఎస్. ఎస్)

గోవాలో విద్యావిధానం సంస్కరణ

ఈ మాసాంతంలోగా కమిటీ నివేదిక అందనున్నట్లు శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8

న్యూఢిల్లీ, విద్యా విధానాన్ని పరిపాలన పద్ధతులను సమీక్షించేందుకు కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన సంఘం ఈ మాసాంతంలోగా నివేదికను అందజేస్తుంది.

ఈ విషయాన్ని రాజ్యసభలో శ్రీ బి. యస్ భార్గవాకు యిచ్చిన ఒక లిఖిత పూర్వక సమాధానంలో నెహ్రూ తెలియ చేశారు.

పి. టి. ఐ.

రాష్ట్ర మంతటికీ వర్తించే సమగ్ర నిబంధనావళి ఏర్పాటు చేయాలి

ప్రభుత్వానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సూచన

హైదరాబాదు, మే 8

రాష్ట్ర మంతటికి వర్తించే విధంగా ఒకే విధమైన సమగ్ర నిర్బంధనావళిని రూపొందించేందుకు ఉన్నతాధికార సంస్థాన్ని నియమించాలని ప్రభుత్వానికి రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సూచించింది.

నిబంధనావళిలో యితర విషయాలతోపాటు దిగువ హక్కులు కూడా ఉండాలని ఉపాధ్యాయ సంఘం అభిప్రాయ పడింది.

ప్రాథమిక సెకండరీ దశలలో జాతీయభాషా ధ్యేయంలో విద్యాస్థాయి సరాకరణ ఉపాధ్యాయుల వేతనాలకు సంబంధించిన సూత్రాలు మొదలగునవి.

87వ రూపాయలవరకుటకం పొందే ప్రతి ఉపాధ్యాయునికి తల వొకటికి 10 రూపాయలు చొప్పున అదనపు కురువు భత్యం మంజూరు చేయాలని కోరుతూ ఈ పేపురల యిటీవల దరలు వివరీతంగా పెరగటంవలన అవసరమైందని, దీనిని ఏప్రిల్ మొదటితేదీనుంచి వర్తింపచేయాలని ఉపాధ్యాయ సంఘం ఒక తీర్మానంలో కోరింది.

జీవనవ్యయం యిటీవల వివరీతంగా పెరిగినందున తమ ఉద్యోగులకు జీతాలు పెంచాలన్న మైసూర్, మదరాసు ప్రభుత్వాల ఆలోచనను, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను గురించి కూడా ఈ తీర్మానంలో ప్రస్తావించారు.

సెకండరీ విద్యను పట్టణానే యడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కారణమో సెకండరీ విద్యార్థులను పెంచేందుకు కృషి చేయటానికి గ్రాంట్లు విషయంలో తోడ్పడటానికి విద్యా విద్యాలయ గ్రాంట్సు కమిషన్ వలెనే సెకండరీ విద్యకు కూడా గ్రాంట్సు కమీషను కొక దానిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఉపాధ్యాయ సంఘం సూచించింది

పదవ తరగతిపూర్తికి సెకండరీబోర్డులాంటి వివిధ కమిటీలలో ఉపాధ్యాయ సంఘానికి ప్రాతి నిధ్యం యివ్వక పోయినందున ఉపాధ్యాయ సంఘం విచారాన్ని వెలిబుచ్చింది.

వీటితోపాటు మరొక నాలుగు తీర్మానాలు కూడా ఆమోదించబడ్డాయి.

పోలీసులతో ఘర్షణలో 15 గురు తిరుగుబాటుదారులు హతం

ఖాట్మండూ, మే 8

నేపాల్‌లోని యీర్పు మూడవ జిల్లాలో "జాతివిద్రోహులపై పోలీసులు, సైన్యం కలిసి సమష్టిగా జరిపిన దాడులలో ఐదుగురు తిరుగుబాటుదారులు ప్రాణాలు కోల్పోయారు

మరో ఇద్దరు తిరుగుబాటు దార్లు గాయపడ్డారు. ఒకడని అరెస్టుచేశారు, వాని వద్ద కొంత మందుగుండు సామగ్రి రేడియో సెట్టు దొరికాయి.

ఈచర్య అనంతం స్థానిక ప్రజలు పోలీసులకు పూలమాలలు వేసినట్టు దేశీయాంశాఖ తెలిపినది.

పి. క్యూవార్డులకు అదనపు నీటిసరఫరా

కార్పొరేటర్ అభ్యర్థన

హైదరాబాద్, మే 8

"పి. క్యూ" వార్డులకు నీటి సరఫరాను హెచ్చించ్చి వలసిన అవశ్యకతను మునిసిపల్ కౌన్సిలర్ మహమ్మద్ జఫీర్ అధికారుల దృష్టికి తెచ్చారు.

కొద్ది రోజుల క్రితం జరిగిన ఎగ్జిక్యూటిక్ ఇంజనీర్ల సమావేశంలో సీశాఖల మండి. చిలకల గూడలకు నీరు సరఫరా చేసే వేళలను గంటసేపు పొడిగించాలని నిర్ణయించడం జరిగింది. అయినప్పటికీ ఈ విషయంలో ఇంతవరకు ఎటువంటి చర్య గైకొనక పోవడం శోచనీయం అని ఆయన అన్నారు.

మంత్రులకు జిల్లా పరిత్తుష సమితి అధ్యక్షుల విందు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు మే 8

హైదరాబాదు జిల్లాపరిషత్ సభ్యులైన రాష్ట్రమంత్రుల గౌరవార్థం మీర్ ఆలంఆతిథిభవనంలో నిన్న సాయంత్రం ఒక విందు జరిగింది.

మంత్రులు డాక్టర్ మర్రి చెన్నారెడ్డి, డాక్టర్ యమ్ యస్, లక్ష్మీ నర్సయ్య మీర్ అమ్జద్ అలీ ఖాన్ పరిత్తుషులు విందుకు హాజరైనారు.

పరిషత్తు అధ్యక్షుడు జిల్లాలోని వివిధ పంచాయితీసమితుల అధ్యక్షులు ఏర్పాటుచేసిన ఈ విందులో విశాఖ ఖాన్ పంచాయితీసమితి అధ్యక్షుడు శ్రీ ముద్దా వీరమల్లప్ప ఇబ్రాహీంపట్నం సమితి అధ్యక్షుడు శ్రీ అనంతరెడ్డి ప్రసంగిస్తూ హైదరాబాదుజిల్లా సర్వతోముఖాభివృద్ధికి మంత్రులు కృషి చేస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తమకు లభించిన అభినందన పత్రాలకానికి మంత్రులతరపున లక్ష మధ్యతరగతి పరిశ్రమలమంత్రి లక్ష్మీ నర్సయ్య సమాధానమిచ్చారు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ మామిడి శోభనరెడ్డి పరిషత్తు కార్యదర్శి శ్రీ యం. రాజోపాధ్యాయ రావు జిల్లాకలెక్టర్ శ్రీ కొండవల్లి హనుమంతరావు ప్రభృతులు కూడా ఈ విందులో పాల్గొన్నారు. రాయిటర్.

నామ్‌థా సమీపంలో మితవాద సేనల సమీకరణ

వియంటైన్, మే 8

కమ్యూనిస్టు అనుకూల దళాలపై దాడికి తట్టుకోలేక ఉత్తర లావోస్ పట్టణమనామ్ థామ వదిలివెళ్ళినమిత్రవాద లావోస్ దళాలు 90 మైళ్ళ దూరంలో ఒకచోట కూడుతున్నట్టు సీనియర్ అమెరికన్ అధికారి ఒకరు అన్నారు. రాయిటర్

హింద్ మజ్దూర్ సభకు నూతన కార్యవర్గం

కోయంబత్తూర్, మే 8

కోయంబత్తూర్ జిల్లా టెక్స్‌టైల్ వర్కర్ల యూనియన్ విధాన కార్యదర్శి శ్రీ పి. ఎస్. చిన్నాదురైని హింద్ మజ్దూర్ సభ పదవ సమ్మేళనం నేడు పార్టీ నూతనాధ్యక్షుడుగా ఎన్నుకొన్నది

శ్రీయుతులు బి ఎస్. మహాదేవ్ సింగ్. ఎస్. సి. సి. ఆంథోనిపిళ్లై. దేవెన్ సేన్. బ్రిజ్‌కిషోర్ శాస్త్రి. శ్రీమతి మనిబెన్ వారా ఉపాధ్యక్షులుగాను శ్రీ బాగారాం తుల్పులే ప్రధాన కార్యదర్శిగాను. శ్రీయుతులు రామ్‌దేశాయ్ పరితోష్ బెనర్జీ కార్యదర్శులుగాను శ్రీ కె. ఎ. ఖాన్ కోశాధికారిగాను ఎన్నికైనారు

17 మంది కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైనారు. పి. పి. ఐ.

కౌన్సిల్‌కు స్వతంత్రపార్టీ అభ్యర్థుల

మే 12 న గుంటూరు సమావేశంలో నిర్ణయం

హైదరాబాదు, మే 8

రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు స్థానిక సంస్థల నియోజకవర్గం అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి పోటీ చేయడానికి స్వతంత్రపార్టీ అభ్యర్థులను నిర్ణయించడానికి రాష్ట్ర స్వతంత్రపార్టీ ఎన్నికల సంఘ అత్యవసర సమావేశం మే 12 వ తేదీ నాడు గుంటూరులో జరుగుతుంది.

ఉపాధ్యాయ పట్టభద్రుల నియోజక వర్గం నుంచి పార్టీ అభ్యర్థులను నిలబెట్టడమా లేక ఇండిపెండెంట్లను బలపరచడమా అనే విషయాన్ని కూడా ఈ సమావేశం నిర్ణయిస్తుంది.

కాల్పూర్, మే 8

ఉత్తర కనరా జిల్లా స్థానిక సంస్థల నియోజక వర్గం నుంచి శ్రీ ఎస్ డి. గాంకర్ మైసూర్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు ఎన్నికైనారు.

శ్రీ రాజేంద్రప్రసాద్‌కు ప్రేమపూర్వక వీడ్కోలు

(1వ పేజీ తరువాయి)

పూర్వం దేశస్వాతంత్ర్యం కొరకుపాగిన పోరాటంతోను సంబంధం కలిగిఉండడం తనకు గొప్ప అదృష్టంగా రాష్ట్రపతి పేర్కొన్నారు. స్వాతంత్ర్యసముపార్జన తర్వాత దానిని దృఢతరం చేసేందుకు మరింత త్యాగం ప్రదర్శించాల్సిన అగత్యం ఉన్నట్లు తాను తరచు భావించేవాడినని అన్నారు డాక్టర్ ప్రసాద్.

స్వాతంత్ర్యం అతిముఖ్యమైనది. అతి విలువైనదని. అయితే అతి విశేషమైన బాధ్యతలతోకూడుకొన్నందుని మైలకువతో నేర్పుగా. సమర్థవంతంగా ఆ బాధ్యతలను నిర్వహించని పక్షంలో స్వాతంత్ర్యం మాయం కాగలదన్న విషయం గుర్తుంచుకోవాలని ఆయన హెచ్చరించారు.

దేశ పరిపాలనా బాధ్యతల పై ఆధ్వర్యం వహించిన గత పది పన్నెండేళ్ళను తలచుకొన్నప్పుడు, మనం సాధించిన దానికన్నా భవిష్యత్తులో సాధించిన దాని కన్నా భవిష్యత్తులో సాధించవలసినది అధికంగా ఉన్నదని డాక్టర్ ప్రసాద్ చెప్పారు.

ఆర్థిక రంగంలో సాధిస్తున్న అభివృద్ధితోపాటు నైతికంగాను, ఆధ్యాత్మికంగాను కూడా ముందుకు పోవడానికి మనం ప్రయత్నించాలి దురదృష్టంకొద్ది పరిస్థితులు మనం ఆశించిన విధంగా ఉండవు. వాటినివారణకు ప్రతిఒక్కరూ కృషి చేయక తప్పదు అని అన్నారు, రాష్ట్రపతి

డాక్టర్ ప్రసాద్ ఉదాహరణకు జాతీయ సమైక్యత విషయం ప్రస్తావించి ఏదోఒక సాకుపై ప్రతి సందర్భంలోను తప్పటడుగులేసే విధంగా మన దృక్పథంలో అభివృద్ధి చెందిన సంకుచిత్వాన్ని పేర్కొన్నారు. భాషా విషయం కానివ్వండి మతానికి సంబంధించినది కానివ్వండి, అభివృద్ధి కార్యక్రమాలకు చెందినది కానివ్వండి చిన్న చిన్నవర్గాల శ్రేయస్సుకై మొత్తం దేశంయొక్క ప్రయోజనాలను విస్మరించడం జరుగుతున్నదని చెప్పారు.

ఈ లాంటి చిల్లర విషయాలపై మొత్తంమీద జాతి శ్రేయస్సును ప్రధానంగా ఎంచేటట్లు పార్లమెంటు సభ్యులుగా, ప్రజానిధులుగా మీరు ప్రతిఒక్కరికి బోధించవలసింది.

ఫలానాప్రాంతంపదోఒక రాష్ట్రంలో లేదిందనో, నదీజలాల పంపిణీ అనో, ఏదోఒక ప్రాంతంలో ఫ్యాక్టరీలు పరిశ్రమలు స్థాపన అనో మనలో అనైక్యతకు దారి తీయడం జరుగుతుంది. ఇట్టి సమస్యలను అమలు పరచడానికి మనం సమీకృతంగా. మహాధ్యానంతో ఈ కృషి చేయాలి సత్యాన్ని విస్మరించడం జరిగితే మన లక్ష్యమే తప్పిపోవడం కాక, మనం సాధించినది కూడా వదలు కోవలసి వస్తుందన్న విషయం మరువ రాదని రాష్ట్రపతి హెచ్చరించారు.

భారత దేశంలో గతంలో చాలా సంవత్సరాలుగా ఉన్న ప్రజాస్వామిక వ్యవస్థను ప్రస్తావించి, ప్రజాస్వామ్యం రెండువైపులా పదును కలిగిన కత్తి వంటిదనీ, దానిని సరిగా నిర్వహించి సంక్రమంగా శ్రద్ధ వహించిన పక్షంలో ప్రజలకు అన్ని శుభములను చేకూర్చ కలుగుతుంది.

ప్రజలందరికి శ్రేయస్సు చేకూర్చువలే మనలో ప్రతి ఒక్కడు కోరదగినదనీ, మనలో ఏ ఒకరికో, ఏకొద్దిమందో కోరుచున్నాని ప్రజాస్వామ్యం అంగీకరించదన్న విషయం మరువరాదని చెప్పారు. ప్రజాస్వామ్యంలో కొంత నిగ్రహభావం సమాధాన పడడం ఈ లక్షణాలు అవసరమని అన్నారు.

ప్రపంచ చరిత్రలో యిదివరకు కనివిని ఎరుగని విధంగా భారీ ఎత్తున దేశంలో జరిగిన మూడు సాధారణ ఎన్నికలను గురించి చెబుతూ, సంఘాటించవలసి సంఘటించడానికి అనుమతించరాని పరిస్థితులు ఏర్పడినట్లు వచ్చిన ఫిర్యాదులను పదంతులను మరువరాదని చెప్పారు. ఇండియా నీద దేశమనీ, కాని ఖర్చు పెట్ట సమ్మతంగా అనుమతించినది అయినప్పటికీ-ఎక్కువైనందున సామాన్యులు ఎన్నికలలో గెలవడానికి తమపై తాము ఆధారపడజాలరని మనం వారికి తెలియచెప్పవలసిఉందన్నారు. ఈ ప్రయోగాన్ని విజయవంతం చేయదలచుకొన్న పక్షంలో ఎన్నికల ఖర్చులను తగ్గించడానికి మార్గాలను అన్వేషించాలని చెప్పారు.

ఎక్కువ మొత్తం ఖర్చు పెట్టినమని అభ్యర్థికి భారం పెరగడమేకాక అవాంఛనీయమైన పరిణామాలకు దారి తీయవచ్చు కూడా పార్టీలపై కాని. యితరులపై కాని ఆధారపడినందున ఆపార్టీల ఆ వ్యక్తుల మెహమాటానికి లోబడకతప్పదు. అందువల్ల యీ ఖర్చును జాగ్రత్త తగ్గించడానికి మనం దారి కనిపెట్టాలని రాష్ట్రపతి పేర్కొన్నారు.

ప్రతివిషయంలోను ప్రభుత్వంపై ఆధారపడేతత్వాన్ని సాధ్యమైనంత వరకు ప్రోత్సాహించాలని చెప్పారు. ప్రజలు ఆత్మబలంతో పెద్ద సమస్యలను ఎదుర్కొని నిరుత్సాహపూరిత వాతావరణంలో కార్యాలను సాధించడం జరుగని పక్షంలో చివరకు నష్టపడేది దేశమేనని ఆయన హెచ్చరించారు.

సన్మాన పత్రంలో పేర్కొనిన ప్రశంసలను ప్రస్తావిస్తూ అందులో ఎక్కువ భాగానికి అయినా తాను అర్హుడనుకావని అన్నారు డాక్టర్ ప్రసాద్ 'ఈ పదవిని ఆక్రమించడానికి ముందుకాని ఆక్రమించిన తర్వాత కాని ఏదో చేశానని నేను భావించడం లేద'న్నారు ఆయన.

రాష్ట్రసభ ఉపాధ్యక్షురాలు శ్రీమతి వైలెట్ ఆల్వా వందన సమర్పణచేస్తూ రాష్ట్రపతికి ప్రజలకు మధ్య అవిచ్ఛిన్నమైన ప్రేమానురాగాలను గురించి చెప్పారు. దేశంలో అత్యున్నతమైన పదవిని స్వీకరించి నప్పటికీ, డాక్టర్ ప్రసాద్ సామాన్య వ్యక్తికి ప్రతినిధిగానే ఉన్నారని ఆమె పేర్కొన్నారు.

ఫాతిమా మహిళా కళాశాల మూసివేత ప్రతిపాదనలపట్ల వరంగల్ ప్రజల ఆందోళన

హైదరాబాదు, మే 8

వచ్చే విద్యా సంవత్సర నుండి వరంగల్ ఫాతిమా మహిళా కళాశాల మూసివేయాలన్న ప్రతిపాదనపట్ల శాసన సభ్యుడు శ్రీ బి హయగ్రీవాచారి శ్రీయుతులు కమాలుద్దీన్ యం. క్రిష్ణ, గోపాలరావు లింగం సి హెచ్ నాగభూషణరావు. సి వాసుదేవ రెడ్డి, కె. లక్ష్మీనరసింహా రెడ్డి ఏ. వెంకటేశ్వరరావు యస్ యతిరాజారావు ప్రభృతులు అసంతృప్తిని వెల్లడించారు.

మహిళలకు ప్రత్యేక కళాశాల స్థాపించాలని ప్రభుత్వం యోచిస్తున్న ప్పుడిదు ఈ నిర్ణయం బయటి పడిందని వారు పేర్కొన్నారు.

స్త్రీలకు అధికతర విద్యావకాశాన్ని కల్పించేందుకు ఒక ప్రత్యేక కళాశాల అవసరకు నితలంచ బడింది. ఈ తరుణంలోతమతో ఎప్పుడూ సహకరిస్తున్న సానిక ప్రముఖులను గానీ. కళాశాల నిర్వహణకు గ్రాంటు యిస్తున్న ప్రభుత్వాన్ని కాని సంప్రతించ కుండా ముందుగా తెలియ జేయకుండానే ఫాతిమా కళాశాల యజమానులు కళాశాలను మూసి వేయాలని నిర్ణయించుకొనటం చాలా ఆశ్చర్యంగా ఉందని వారు తెలిపారు. మహిళకు ప్రత్యేక కళాశాల లేనందున ఈ కళాశాలలో చదువు కొంటున్న విద్యార్థినులు కళాశాల మూయబడిన యెడల చదువుకు స్వస్తి చెప్పటంతప్పమరొకమార్గంలేదని వీరన్నారు.

ఈ పరిస్థితు లన్నింటినీ దృష్టి యందుంచుకొని ఫాతిమాను పాఠశాలకాలాల నిర్వహింప జేయడంకు కానీ లేక మహిళలకు మరొక కళాశాల ప్రారంభించ జేయడంకు కానీ

వ్యాపార సరళి

కొత్తూరు సీతయ్య గుప్త
ఫోన్ 4255
100 కిలోగ్రాముల తూకం

మంగళవారం 8-5-1962

వన్నెయియ్యం పా॥	81-00	95-00
వన్నెయియ్యం కొ॥	68-00	78-00
ముతక బి॥	50-00	52-00
అక్కుల్లు	56-50	60-00
19 నెం. బి॥	52-00	61-00
గొట్టె	48-00	49-00
24 నెం. బి॥	64-00	66-00
యం కె కె. బి॥	63-50	65-00
కుసుమ బి॥	58-00	59-00
తెల్ల తొన్నలు	44-00	46 —
చట్టి ,,	37-50	41-50
తచ్చ ,,	87-00	88-00
పసుపు	150-00	152-00
ఎర్ర కందులు	48-50	49-00
పెద్ద కందులు	44-00	45-00
పెసలు	48-52	53-00
మినుములు	70-00	74-
పెసగలు	44-00	45-00
ఉలవలు	23-50	27-00
తెల్లం	44-00	52-00
మిర్చి	195-00	230-00
చింతపండు	62-00	90-00
ఉల్లిగడ్డ	7-00	13-00
గోధుమలు	55-00	64-00
ఎఱ్ఱ గోధుమలు	52-00	55-00
గొట్టె గోధుమలు	53-00	55-00
కుసుమలు	49-00	52-00
శుద్ధులు	120-00	180-00
పలుకు	83-00	85-00
పెద్ద ఇలాచీ	103-00	104-00
ఆముదాలు	62-50	63-00
పత్తి గింజలు	33-50	36-50
మారె 10 కి॥ గా	19-00	19-00
పెద్ద కందిపప్పు	62-00	65-00
చిన్న కందిపప్పు	57-00	59-00
మినప పప్పు	95-00	98-00
పెసర పప్పు	70-00	72-00
పెసగ పప్పు	52-00	55-00
పిలి పెసగ పప్పు	56-00	57-00
శనగ పప్పు కొ॥	45-00	46-00
ధనియాలు కొ॥	58-50	72-00

దెబ్బడి భూమయ్య నారాయణ
వెండి బంగారం వగల వర్తకులు
సిద్ధంబరీ బజార్
ఫోన్ 5260

తేజా బంగారు	123-00
కిసాన్ మార్కు విళ్లలు	123-25
వెండి కిలో	230-00
" 10 గ్రాములు	2-33
సిల్వర్	95-00

బొంబాయి మార్కెట్

బొంబాయి. మే 8

బులియన్ :	
వెండి రెడి	222-00
వాయిదా	217-65
బంగారం రెడి	120-85
వాయిదా	120-20
పసర్	96-50
ప్రత్తి-బెంగాల్ రెడి	229-263
ఉప్లా-దొలీరా	213-219
కెరెల్లా	229-256.90
విజయ-బ్రోచ్	259-293
నూనెగింజల [వాయిదా]	
ఆముదాలు (జూన్)	165-75
వేరు సెనగ (మే)	215-50
అవిశె (జూన్)	37-50
ప్రత్తి గింజలు (ఎ)	104-00
నూనె గింజలు [రెడి]	
వేరు సెనగ పెద్దవి	45-25
.. (నిజాం)	45-00
కోరమాండల్	47-00
అవిశె పెద్దవి)	36-62
.. (చిన్నవి)	35-25
ఆముదాలు (మద్రాసు)	33-12
.. పెద్దవి)	32-00
వేరు సెనగనూనె రెడి	18-80
అవిశెనూనె రెడి	15-65
ఆముదం మొదటి	14-60
.. రెండవ రకం	14-30
కొబ్బరి నూనె	27-00
మిరియాలు	170-00
పాదరసం	2100
కర్పూరం (రెడి)	17-50
లవంగాలు	320-00
రాగిపుక్కు	530-00
సీసం	126-00

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చిత్తూరుజిల్లా పర్యటన

హైదరాబాద్. మే 8

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య చిత్తూరు జిల్లాలో తొమ్మిది రోజులు పర్యటించడానికి నిన్న యిక్కడినుంచి బయలుదేరి వెళ్లారు.

వారివెంట కార్యదర్శి శ్రీ విజయ భాస్కర రెడ్డికూడా వున్నాడు

పర్యటన ముగించుకుని హైదరాబాదు తిరిగిరాగానే శ్రీ బ్రహ్మయ్య వారి బసను గాంధీభవనంలోకి మారుస్తారు

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors at the Deccan Chronicle Press 16. Sarojini Devi Road. Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal. I.M.E.S. Editor: Gora Sastri.

కులతత్వాలను నిర్మూలించనిదే ప్రగతి అసాధ్యం

బీహార్ ప్రజలకు డాక్టర్ జాకిర్ హుస్సేన్ విజ్ఞప్తి

పాట్నా మే 8

కులతత్వాలనే మహా మారిని నిర్మూలించని పక్షంలో బీహార్ రాష్ట్రి భవితవ్యం ఆశా జనకం కాజాలదని ఈ రాష్ట్రి గవర్నర్ పదవి నుంచి విరమించనున్న ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన డాక్టర్ జాకిర్ హుస్సేన్ నిన్న ఇక్కడ అన్నారు.

కులతత్వాన్ని రూపుమాపనిపక్షంలో ఆదే ప్రజలను నిర్మూలించగలదని ఆయన హెచ్చరిక చేసిన తలకు వీడ్కోలు చెప్పే సమిత్తం రాష్ట్రి ముఖ్యమంత్రి పండిత బినోదా నంద ఝా ఏర్పాటుచేసిన విందులో ప్రసంగిస్తూ కులతత్వం సామాజిక జీవికంవరకే పరిమితమై ఉన్నంత కాలం అది అంతగా ప్రమాదకారి కాలేదని కాని నేడది రాజకీయాలలో ప్రధానపాత్రి వహించటం ప్రమాద హేతువు అనీడా॥ హుస్సేన్ హెచ్చరిక చేశారు

అన్నివర్గాల ప్రజలు నిజాయితీ ధృఢ సంకల్పంతో పని చేయని పక్షంలో, కుల తత్వంతో కూడిన రాజకీయాలు రాష్ట్రాన్ని నాశనం చేయగలవని ఆయన అన్నారు

కుల తత్వాలను విడనాడి. ప్రజలు సక్రమ మార్గంలో పురోగమించే పక్షంలో దేశ ఖనిజ సంపదలో నాలిగింట మూడువంతులు కల బీహార్ రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్తు వుంటుందని ఆయన అన్నారు.

బీహార్ గతంలో మహోత్తర వైభవంతో తులతూగిందనీ. కృతనిశ్చయంతో నేడు ప్రజలు అభివృద్ధికై పూనుకోని పక్షంలో ఆ గతం కేవలం స్మృతిగానే మిగిలిపోగలదని ఆయనఅన్నారు.

ప్రజల పురోగతికి సక్రమమైన ఉపాధ్యాయులు. విద్యావిధానం. అవసరమని ఆయన అన్నారు.

రష్యాలో దినపత్రికలు ఏడుకోట్ల పైచిలుకు ప్రతుల ముద్రణ

1917లో సోషలిస్టు విప్లవం జరిగి రష్యాలో సోవియట్ ప్రభుత్వం స్థాపింపబడటానికి పూర్వమే సోవియట్ పత్రికా రంగం ప్రారంభమయింది.

ఈ నెల 5వ తేదీన "ప్రవ్దా" వార్తా పత్రిక 50వ వార్షికోత్సవం జరిగింది. కమ్యూనిస్టుపార్టీ పత్రిక అయిన "ప్రవ్దా" మొట్టమొదటి సంచిక 60 000 ప్రతులు అచ్చువేయబడ్డది. 1917 అక్టోబరు సోషలిస్టు విప్లవ విజయానికి యీపత్రిక అత్యంతంగా దోహదం చేసింది. త్వరలోనే దాని ప్రచారం 200 000కు పెరిగింది. ఇప్పుడు దాని ప్రచారం ఆరవైలక్షలు

ప్రవ్దా మొట్టమొదటి సంచిక ప్రచురింపబడిన సందర్భంగా ప్రతి మే 5వ తేదీని సోవియట్ దేశ పత్రికా దినంగా జరుపుకొనబడు తున్నది.

సోవియట్ దేశపు తక్కిన పత్రికలు గూడా ప్రవ్దాలాగే బహుళ ప్రచారంలోకి వచ్చాయి 1961వాటికి సోవియట్ దేశంలో మొత్తం యేడుకోట్ల పదిలక్షల ప్రచారంగల 6,692 వార్తాపత్రికలున్నాయి. ఇవిగాక గ్రామీణ ప్రాంతాల్లో 2,419 చిన్న సమిష్టి వ్యవసాయ క్షేత్ర పత్రికలున్నాయి.

సోవియట్ దేశం గత సంవత్సరం ఎనభై యేడు కోట్ల ఇరవై లక్షల ప్రతుల్లో 4,121 మేగజైన్లను ప్రచురించింది. విప్లవానికి పూర్వపు పరిస్థితితో పోల్చినట్లయితే మేగజైన్ల సంఖ్య దాదాపు మూడురెట్లు పెరిగింది.

సోవియట్ దేశంలో ప్రతి రోజు సగటున నాలుగుకోట్ల ముప్పైలక్షల వార్తా పత్రికలు, 2,400,000 మేగజైన్లు అచ్చవుతున్నాయి.

"దేశమంతటా ప్రచారంలో ఉన్న ప్రవ్దా" ఇజ్వెస్తియాలలాంటి పత్రికలేగాక ప్రతి రిపబ్లిక్‌కూ వేరువేరుగా పత్రికలున్నాయి.

సాధారణ రాజకీయ వార్తా పత్రికలేగాక వేరువేరు విషయాలకు సంబంధించిన ప్రత్యేక పత్రికలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు, సాంకేతిక శాస్త్రం రవాణా. నిర్మాణ విషయాలకు సంబంధించి 69 పత్రికలూ. సంస్కృతి సాహిత్యం కళలు, విద్యకు సంబంధించి 31 పత్రికలూ ఉన్నాయి బాలలు. యువజనుల పత్రికల ప్రచురణ పట్ల చాలా శ్రద్ధ వహింపబడుతున్నది పాఠశాల బాలల కుద్దేశింపబడిన "పయొనెర్స్కయా ప్రవ్దా" 1961 లో నలభై లక్షల ప్రతుల్లో ప్రచురింపబడుతూ వచ్చింది. యువజనుల కుద్దేశింపబడిన కోమ్సొమోల్స్కయా ప్రవ్దా 8,350 000 ప్రతుల్లో ప్రకటించబడుతూవచ్చింది.

1961 లో సోవియట్ దేశంలో వార్తా పత్రికలు 59 భాషల్లో మేగజైన్లు 47 భాషల్లో ప్రకటించబడుతూ వచ్చాయి. సోవియట్ దేశంలోని అనేక అల్పసంఖ్యాక జాతులకు వారి మాతృభాషలో పత్రికలు 1917 సోషలిస్టు విప్లవం తర్వాతనే మొట్టమొదటి సారిగా ప్రారంభమయాయి.

సెకండరీ విద్యాస్థాయిలో గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

హైదరాబాదు మే 8

సెకండరీ విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిని సమన్వయం చేసే నిమిత్తం సెకండరీ విద్యను పటిష్టం చేయటానికై రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాలకై నిధులనుసమకూర్చే నిమిత్తం యూనివర్సిటి గ్రాంట్స్ కమీషన్ పద్ధతిలో సెకండరీ విద్యాస్థాయిలో కూడా ఒకగ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయ వలసిందారాష్ట్రి ఉపాధ్యాయ రంపం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

రాష్ట్రి ఉపాధ్యాయుల సంఘం కౌన్సిల్ నేడిక్కడ సమావేశమై పై విజ్ఞప్తిలో కూడిన ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

సోషలిస్టు సమాజస్థాపన లక్ష్యానికి అనుగుణ్యంగా జాతీయ ప్రాథమిక విద్యను తీర్చిదిద్దే నిమిత్తంఒకసంఘాన్ని నియమించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తిరిగి అభ్యర్థిస్తూ నేటి సమావేశం తీర్మానించింది

నెలకు 375 రూపాయల వరకు వేతనం పొందుతున్న ఉపాధ్యాయులందరికీ అదనంగా 10 రూపాయల కరువు భత్యాన్ని ఇవ్వాలఇకూడా కౌన్సిల్ ప్రభుత్వాన్ని కోరింది.

తెలంగాణా ఉపాధ్యాయ నియోజక వర్గంనుంచి రాష్ట్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ స్థానానికి శ్రీ నరసింగరావును అభ్యర్థిగా నిర్ణయిస్తూ పర్యవర్గం చేసిన నిర్ణయాన్ని కౌన్సిల్ ఆమోదించినది.

పశువ్యాధుల నివారణకై పరిశోధనలు

బ్రిటన్‌లో భారతీయుని కృషి

లండన్, మే 8

కొన్ని రకాల విషక్రిముల ద్వారా పశువులకు వచ్చే వ్యాధుల నివారణకూ నిరోధానికి ఉపయోగపడే మందును (వాక్సిన్) కనిపెట్టే పరిశోధనలు శ్రీ ఎస్. ఎస్. దత్ బ్రిటన్‌లో ఇప్పుడు చేస్తున్నారు. ఉత్తర ప్రదేశ్‌లోని ముక్తేశ్వర్ ఇండియన్ వెటర్నరీ ఇన్స్టిట్యూట్‌లో పరిశోధన ఉద్యోగి డాక్టర్ దత్ నఫీల్డ్ ధర్మసంస్థ సహాయంతో బ్రిటన్‌లో పరిశోధనలు చేస్తున్నారు.

కృత్రిమంగా పశువులకు వ్యాధులను కలిగించి వాటినుంచి తీసే వాక్సిన్‌తో ఆసియా రాజ్యాలలో పశువుల వ్యాధులను ఇంత వరకూ నిరోధించుతున్నారు. మూడు రకాల వాక్సిన్‌లు మాత్రమే వాడుకలోఉన్నవి ఆసియా రాజ్యాల్లో పశువుల నోటికి కాళ్ళకూవచ్చే వ్యాధులను ఈ వాక్సిన్‌లకు నిరోధించలేక పోతున్నారు. భారత దేశంలో పశువులకు వచ్చే వ్యాధులను వాటి నిరోధక పద్ధతులను గురించి శ్రీదత్ పరిశోధనలు చేస్తున్నారు.

హైదరాబాదు రోటరీక్లబ్

హైదరాబాదు, మే 8.

హైదరాబాదు రోటరీక్లబ్బు సమావేశం రేపు సాయంకాలం 6-30 గంటలకు రిట్జ్ హోటలులో జరుగుతుంది

రేడియం ఇన్‌స్టిట్యూట్ కెన్సరు ఆస్పత్రి సూపరింటెండెంటు డాక్టరు హెచ్ సయ్యద్ అలీ. వారి అమెరికా యాత్ర విశేషాలను గూర్చి మాట్లాడుతారు.

ఈడిబజారులో దొంగతనం

హైదరాబాదు, మే 8

ఈడిబజారులోని న్యాయా ముద్దిన్ మొహిమిన్ యింట్లో మొన్న రాత్రి దొంగలు పడ్డం వలన పదహారు వందల రూపాయలు విలువగల బంగారు, వెండి నగలు పోయినట్టు పోలీసులకు తెలిపిన వార్తవలన తెలుస్తోంది

మొహిమిన్ ఆరాత్రి ఒంటి గంట వరకూ మెలకువగావుండి. తర్వాత నిద్ర పోయాడు ఉదయం అతని కుటుంబం లేచి చూచెటప్పటికి నగలుగల నాలుగు కర్ర పెట్టెల మూతలు తెరువబడి వున్నాయి వాటిలోని బంగారు, వెండి సామగ్రి పోయింది ఆ నాలుగు ఖాళీ పెట్టెలు యింటికి కొంతకొంత దూరంలో వున్న బహిరంగ ప్రదేశంలో కనబడ్డాయి.

దొంగలు ఖాంపాండుగోడ ప్రాంతం నుండి ఇల్లు జొచ్చినట్లు ఆతర్వాత జాగ్రత్తగా పారి పోయినట్లు పోలీసులు భావిస్తున్నారు

సిటీ పోలీసువారు చురుగ్గా దర్యాప్తు చేస్తున్నారు ఆపెట్టెల మీద కొన్ని వ్రేళ్ళగుర్తులు కనుగొన బడ్డాయి

పోలీసు డిప్యూటీ కమిషనరు శ్రీ ఆర్. కె మునుస్వామి. అసిస్టెంటు కమిషనరు శ్రీ ఆర్. వి. సుబ్బారావు దొంగతనం జరిగిన స్థలాన్ని చూచారు ఇన్ స్పెక్టరు శ్రీ మొహిద్దీన్ పై వారల సలహాలమీద దర్యాప్తు చేస్తున్నారు.

కౌన్సిల్‌కు ఉపాధ్యాయ అభ్యర్థి నిర్ణయం

శ్రీ లక్ష్మారెడ్డి ప్రకటన

హైదరాబాదు, మే 8

లెజిస్లేటివ్ కౌన్సిలుకు ఉపాధ్యాయ సభ్యుడు పోటీ చేయు సందర్భంలో యూనియన్ చేసిన నిర్ణయానికి విరుద్ధంగా ప్రవర్తించిందని రాష్ట్రి ఉపాధ్యాయ యూనియన్ కార్యదర్శి శ్రీ పి లక్ష్మారెడ్డి నిన్న పత్రికల వారికి తెలియజేశారు.

తెలంగాణా తూర్పు ఉపాధ్యాయ నియోజక వర్గంనుండి యూనియన్ తరపున పోటీ చేయడానికి శ్రీ పి నరసింగరావు పేరు నిర్ణయించబడిందనీ. కాని-తర్వాత శ్రీ నరసింగరావు ఉపాధ్యాయుడు కానందున ఆనిర్ణయం తోసివేయడమైందనీ, శ్రీ లక్ష్మారెడ్డి చెప్పారు.

శ్రీ నరసింగరావు విషయమై తిరిగి ఆలోచించి నిర్ణయానికి రావలసిందని యూనియన్ వారికి శ్రీ లక్ష్మారెడ్డి తెలియజేశారు.

ఈ క్లిష్ట పరిస్థితులలోని సమస్య విషయమై యూనియన్‌లోని ప్రాథమిక సభ్యులు అందరూ యూనియన్ సక్రమ పద్ధతిలో నడిచేటట్టు చూడవలసిందని కార్యదర్శి శ్రీ లక్ష్మారెడ్డి వుపాధ్యాయులకు విన్నవం చేసారు.

లఘు పరిశ్రమలకు అధిక ప్రాధాన్యం

శ్రీ సంజీవరెడ్డి ఉద్ఘాటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 7

రాష్ట్రానికి బొగ్గు విద్యుచ్ఛక్తి కొరత అనతి కాలంలోనే తీరిపోతుందన్న ఆశాభావాన్ని ముఖ్య మంత్రి సంజీవరెడ్డి నేడిక్కడి వెల్లడి చేశారు ఎటి పరిస్థితులలోను ముఖ్యంగా పారిశ్రామిక రంగలో అభివృద్ధికి విఘాతంకలించే ఈకొరత ఇలా ఎంతో కాలం కొనసాగదని సంజీవరెడ్డి తెలియ జేశారు.

వాణిజ్య పారిశ్రామిక మండలి ఏర్పాటు చేసిన విందులో ముఖ్యమంత్రి పైవిషయాలను పేర్కొన్నారు.

రాష్ట్రంలో లభించని ఏదో కొందరు సాంకేతిక నిపుణులను యితర రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకొనుటకు ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం ఉండదని ఐతే స్థానిక పరిశ్రమలలో బయిటి వారిని నింపటం ఏమాత్రం సహింప బడదని శ్రీ రెడ్డి అన్నారు,

రాష్ట్రంలో నెలకొల్పు బడుతున్న సింధటిక్ మందుల కర్మాగారం, ఎరువుల కర్మాగారం లాంటి భారీ పరిశ్రమలలో ఉత్పత్తి ప్రారంభమయే వరకు మరొక మూడు సంవత్సరాలు పట్టవచ్చునని అప్పటి వరకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పెరగటం వలన పైకర్మాగారాలకు సరిపడటమే కాక ఇంకా కొత్త వాటికికూడా ఉపయోగపడుతుందనీ, తక్షణ అవసరాలను తీర్చేందుకు కొత్తగూడెం థర్మల్ స్టేషన్‌లో ఈపని ప్రారంభించటానికి తగు చర్యలు గైకొనపడుతున్నాయని కూడా శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

శ్రీశైలం ప్రాజెక్టునుండి లభ్యమవనున్న 1.25లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి రాష్ట్రి భవిష్యదవసరాలను తీర్చ కలుగుతుంది.

బొగ్గు కొరత

బొగ్గుకొరతను గురించి ప్రస్తావించగా రాష్ట్రంలో వాస్తవంగా బొగ్గుకు కొరత లేదని ఐతే ఈ లోపమంత అవసరమైనన్ని వాగెన్లు ప్రత్యేకించ బడక పోవటం వల్లనే ఏర్పడిందని ఈ సమస్య కూడా అతిత్వరలో సాధించ బడుతుందని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

పరిశ్రమాభివృద్ధికి మాత్రం సమంజస మైనరీతిని సహాయం చేయటానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగానే ఉంటుందని రెడ్డి తెలిపారు

ఒక ప్రాంతంలో నిరుద్యోగ నిర్మూలనకు సాధారణంగా పరిశ్రమల నెలకొల్పబడుతాయి అటువంటి సమయంలో పారిశ్రామికవేత్తలు యితర రాష్ట్రాలనుండి కార్మికులను దిగుమతి చేసుకొంటే పరిశ్రమ నెలకొల్పిన ఉద్దేశమే విఫలమవుతుంది. అలాంటప్పుడు ఆ పరిశ్రమ యితర రాష్ట్రాలలో స్థాపించటమే శ్రేయస్కరమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

పరిశ్రమలు

కేంద్ర సహాయంతో నిర్మింప బడనున్న సింధటిక్ మందుల కర్మాగారం కంకు స్థావన వాయిదా వడ్డ విషయం ప్రస్తావించి కొద్ది రోజులలోనే పని ప్రారంభ మవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

కొత్తగూడెం ఎరువుల కర్మాగార స్థావన విషయం రెండు సంవత్సరాల క్రితం తన ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని గురించి ప్రస్తావించి. అప్పటిలో దీనిని ప్రభుత్వరంగంలో నిర్ణయించాలని సంకల్పించి నప్పటికి ఈ కర్మాగారం ప్రైవేటు రంగంలోనే నిర్ణయించ బడాలని యిప్పుడొక నిర్ణయం గైకొనబడిందని ఈకర్మాగారం రెండుసంవత్సరాల్లో నిర్మించబడి అనుకొన్న ప్రకారం సకాలంలో ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న ఆశాభావాన్ని శ్రీ నీలంసంజీవరెడ్డి వెల్లడి చేశారు.

అంతకు పూర్వం వాణిజ్య పారిశ్రామిక మండలి ఉపాధ్యక్షుడు హరిశ్చంద్ర ప్రసాద ముఖ్యమంత్రికి స్వాగతం తెలిపారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల సత్వరాభివృద్ధికి వాణిజ్య పారిశ్రామిక మండలి ప్రభుత్వంతో అవసరాలు ఉన్నంతవరకు అన్ని విధాల సహకరిస్తుందని ఉపాధ్యక్షుడు తన స్వాగతోపన్యాసంలో తెలియ జేశారు,

భారీపరిశ్రమలు రాష్ట్రాభివృద్ధి

భారీ పరిశ్రమలు నెలకొల్పటం మీద నేరాష్ట్రి అభివృద్ధి ఆధారపడి ఉండదని ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి ఈ విందులో ప్రసంగిస్తూ అన్నారంటూ దిగువ వివరాలను పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నాడు.

బీహార్ రాష్ట్రంలో అనేక భారీ పరిశ్రమలు ఉన్నప్పటికి అక్కడ తలసరి ఆదాయం తక్కువగా ఉన్నదని మరొక విధంగా పంజాబ్ రాష్ట్రంలో చిన్న తరగతి మధ్య తరగతి పరిశ్రమలు మాత్రమే ఉన్నప్పటికీ అక్కడ తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్నదని శ్రీ రెడ్డి వివరించారు.

మనది చాలా పేద దేశం అందువలన అమెరికాలోవలె భారీపరిశ్రమలస్థాపనకు మనం కలలు కనకూడదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రి మంతటా లఘు మధ్య తరగతి పరిశ్రమలు నెల కొల్ప బడుటమే మనం ధ్యేయంగా పెట్టుకోవాలని శ్రీ సంజీవ రెడ్డి అన్నారు.

థాయ్‌లాండ్‌లో యాత్రికుల సంఖ్య పెరుగుదల

బాగ్ కాక్, మే 8

గత రెండు సంవత్సరాల్లో థాయ్‌లాండ్‌ను సందర్శించేం దుగ్గాను వచ్చే యాత్రికుల సంఖ్య చురుకుగా పెరుగుతూ వచ్చింది 1959 లో టూరిస్టు ఆర్గనైజేషన్ స్థాపించవడక పూర్వం యాత్రికుల సంఖ్య 61 571 ఆ తరవాత సంవత్సరం, ఆ సంస్థ స్థాపించబడ్డ తరవాత యీ సంఖ్య 81. 540 కి పెరిగింది. 1961 లో యీ సంఖ్య 107.754 వరకు పెరిగింది. యీ అంకెల్ని థాయ్‌విదేశాంగ మంత్రి యీయాత్రాభివృద్ధి సంఘాధ్యక్షుడుగా తనకున్న అధికారాలను పురస్కరించుకుని వెల్లడిచేశాడు (ఏ. ఏ. ఎస్. ఎస్.)

స్వర్గీయ అజయఘోష్ స్మారక భవనం

ఐదారులక్షల ఖర్చుతో ఢిల్లీలో నిర్మించనున్నట్లు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

త్రివేండ్రం, మే 8

స్వర్గీయ అజయఘోష్ స్మారకభవనాన్ని కమ్యూనిస్టుపార్టీ నిర్మించనున్నదని ప్రధాన కార్యదర్శి శ్రీ ఇ యమ్ యస్, నంబూద్రిపాద్ నిన్న ఇక్కడ ప్రకటించారు.

ఢిల్లీలో నిర్మించే స్మారక భవనం నాలుగు అంతస్తులతో ఉంటుందనీ దీనిలో పార్టీ కార్యాలయం హాలు, గ్రంథాలయం, పార్టీ పాఠశాల ఉంటాయనీ, దీని నిర్మాణానికి సుమారు ఐదు లేక ఆరు లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందనీ ఆయన వివరించారు.

పార్టీ జాతీయ కౌన్సిల్ వచ్చే సమావేశం తర్వాత స్మారక భవన నిర్మాణానికి విరాళా లివ్వవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేయగలమని ఆయన అన్నారు.

నగరంలో పాలసరఫరా

హైదరాబాదు, మే 8

1962 మార్చినెలలో పైలట్ పాల సరఫరా పథకం హైదరాబాదు నగర ప్రజలకు 104 565 8 శేర్ల పాలను, ఆధ్వర్యులు ఇతర సంస్థలకు 67.156;6 శేర్ల పాలను సరఫరాచేసింది. హోలీ ఈదిఉత్సవాల సందర్భంగా పాల అవసరానికై ప్రత్యేక చర్యలను కూడా తీసుకున్నారు.

నీటి పారుదల శాఖా మంత్రి పర్యటన

హైదరాబాదు, మే 8

నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖల మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మే 9వ. తేదీ ఉదయం రెండుగంటలకు నెల్లూరు చేరుకుని అలవలపాడు, బ్రహ్మణ క్రాకలలో పర్యటించి మే 15వ. తేదీ ఉదయం 5. 45 గంటలకు హైదరాబాదు, వస్తారు.

ఆయన మే 16వ. తేదీ సాయంత్రం 4-45 గంటలకు సైదుదేరి కడం.నిర్మల్ కుండల పోచంపాడులకు వెళ్ళి మే 18వ. తేదీ ఉదయం 11గటలకు హైద్రాబాదు చేరుకుంటారు.

దేశనాయకులతో నేవిన్ చర్చలు

రంగూన్, మే 8

సోషలిస్టు ధ్యేయాన్ని స్వకీయ విధానంద్వారా సాధించేందుకు అవసరమైన చర్యలను గురించి బర్మా విప్లవపాలక మండలి అధ్యక్షుడు జనరల్ నేవిన్ దేశరాజకీయనాయకులతో నిన్నరాత్రి చర్చలు జరిపారు.

దేశంలోని మూడు ప్రధాన రాజకీయ పక్షాల నాయకులను పిలిపించి బర్మాను సోషలిస్టు ప్రజా స్వామ్య దేశంగా రూపొందించటంలో విప్లవ మండలి విధానాలను పేర్కొంటూ తానీవల చేసిన రేడియో ప్రసంగంలో వివిధాంశాలను నేవిన్ వివరించారు.

దేశాభివృద్ధికై రాజకీయ నాయకుల సూచనలను తమ విధానాలకు విరుద్ధం కాని పక్షంలో విప్లవ పాలక మండలి అంగీకరించ గలదని నేవిన్ వారితో అన్నారట.

బర్మాలో అనుసరిస్తున్న పార్లమెంటరీ ప్రజా స్వామ్యం సోషలిస్ట్ వ్యవస్థ స్థాపనకు దోహద మివ్వజాలదని తాను భావిస్తున్నట్టు కూడా నేవిన్ రాజకీయ నాయకులకు స్పష్టం చేస్తారట.

ముఖ్యమంత్రి కార్యక్రమం

హైద్రాబాదు, మే 8

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి రాయల సీమ పర్యటనలో కర్నూలు. కడప. అనంతపురం. చిత్తూరు జిల్లాలలో ఎనిమిదిరోజులు పర్యటిస్తారు.

వీరు తిరుపతి కొండమీద యీ నెల 19 వ తేదీనివుండి, 21 వ తేదీకి తిరిగి హైద్రాబాదు చేరుకుంటారు

హైదరాబాదు, మే 8

రవాణా. కార్మిక శాఖల మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి మే 9వ తేదీ ఉ. 7 గంటలకు కరీం నగర్ సైదుదేరి వెడతారు. ఆయన వేములవాడ, వరంగల్, పాలకు. రామప్ప. కాలను పాకాలకుకూడా వెళ్ళి మే 17వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు హైద్రాబాద్ వస్తారు.

బెల్లంపల్లిలో దొంగల ముఠా

ఒకేరాత్రి రెండిళ్ళలో 3 వేల రూపాయల చోరీ

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, మే 8

బెల్లంపల్లిలో ఈ నెల 4 వ తేదీ రాత్రి దొంగల ముఠా రెండుయిళ్ళలో జొరబడి సుమారు మూడువేల రూపాయల విలువచేసే ఆస్తిని దోచుకున్నట్లు తెలుస్తున్నది.

హిందూస్థానీ, వచ్చీరాని తెలుగు మాట్లాడే వలుగురు వ్యక్తులతో కూడిన ముఠా ఈ దొంగతనాలకు పాల్పడ్డారని అంటున్నారు.

దొంగలు అసిస్టెంటు ఇంజనీరు శ్రీవి. రామకృష్ణ యింటికిటికీ ఊచలువంచి గృహంలో జొరబడ్డారు. కావలా కాస్తున్న గూర్ఖాను తరుముకొన్నారు కూడా. ఇంటినుంచి ట్రంకుపెట్టెలు, సూట్ కేసులు పట్టుకెళ్ళి. బయట వాటిని తెరచి అందులోఉన్న డబ్బు, యితర వస్తువులను తీసుకెళ్ళారు.

అదేరాత్రి ఈ దొంగల ముఠా బొగ్గు గనులలో ఫోర్మన్‌గా పనిచేస్తున్న శ్రీ నారాయణస్వామి యింటిలో దూరి అతని తల్లి. అవ్వలవద్దకల బంగారు గాజులు గొలుసులను తాకేశారు.

దొంగలు నల్లటి చల్లాడాలు, జీన్స్లు తొడుగుకొని ఉన్నట్లు చెబుతున్నారు.

ఫరిచరు కాజేశాడని కిరాయి దారుపై శ్రీ నగేష్ సతి ఆరోపణ

పోలీసుల దర్యాప్తు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మే 8

తన ఇంటిలో కాపురం ఉన్న రాజా ముత్తం వెంకటరావు పదివేల రూపాయలు విలువచేసే కొయ్య సామగ్రి యితర వస్తువులను అపహరించి నట్లు అస్సాం గవర్నరు అయిన జనరల్ శ్రీ నగేష్ భార్య నగర పోలీసులకు విన్నాయి చేశారు.

రాజా ముత్తంరావు శ్రీమతి నాగేష్ గృహంలో అద్దెకు ఉంటున్నారు. ఒక గదిలో ఆమె సామానులను భద్రపరచు కొన్నారు. తన వస్తువులను తనిఖీ చేయ దలచు కొన్నప్పుడు అనుమతి యివ్వనందున ఆమె పోలీసుల సాయం కోరవలసి వచ్చింది. తీరా చూడగా గది తాళం తీసివేయ బడిఉంది అందులోని వస్తువులు మాయమైనాయి,

ఈ విషయమై హిమాయత్ నగర్ పోలీసులు దర్యాప్తు సాగిస్తున్నారు.

హైదరాబాదు సైన్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాదు, మే 8

హైదరాబాదు "సైన్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా 1962-63 సంవత్సరానికి డాక్టర్ యమ్. జి. క్రిష్ణా ఎన్నికైనారు.

శాస్త్రాన్ని వివిధ సూత్రాలలోప్రచారం చేయటమే ఈ సంఘధ్యేయం హైదరాబాదులో ఈ సంఘం నిర్వహించాలనుకొన్న శాస్త్రీయ ప్రదర్శనకు యింకా ప్రియత్నాలుజరుగుతునేఉన్నవని పదవీ విరమణచేస్తున్న కార్యదర్శి శ్రీ జి. యమ్. శాస్త్రి పేర్కొన్నారు. సుదీర్ఘభవిష్యత్తులోనే సంఘధ్యేయం ఫలీభూతమవచ్చున్న ఆశాభావాన్ని శ్రీ శాస్త్రి